


## కార్మిక, కర్షకుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

-మేడే ర్యాలీలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

2లో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 02, మే 2023 16 పేజీలు

# ముహూర్తం మే 15?

### కర్ణాటక ఫలితాల వరకూ వేచి చూసే ధోరణి

ముహూర్తం ముంచుకొచ్చింది. తన రాజకీయ భవితవ్యంపై పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక ప్రకటన చేసే సమయం ఆసన్నమైంది. ఈ నెల 13న కర్ణాటక ఎన్నికల ఫలితాలు రానుండగా ఆ ఫలితాలకు అనుగుణంగానే పొంగులేటి నిర్ణయం ఉండే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మే 15 నుండి నిత్యం ప్రజల్లో ఉండేలా ఇప్పటికే ప్లాన్ చేసుకున్న పొంగులేటి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాదయాత్రకు సిద్ధమవుతున్నారు. ఖమ్మంలో ఈ నెల 8న నిర్వహించనున్న ఆత్మీయ సమ్మేళన సభలో పాద యాత్రపై ప్రకటన చేయనున్నారు. కల్లూరు మండలం నారాయణపురం నుండి ప్రారంభంకానున్న ఈ పాద యాత్ర ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అన్ని మండలాలను చుట్టి వచ్చేలా ప్లాన్ చేసినట్లు సమాచారం.

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

2లో..

- మే మూడో వారంలో పొంగులేటి కీలక ప్రకటన
- మే 8న ఖమ్మంలో ఆత్మీయ సమ్మేళన సభ
- ఖమ్మం సభ నుండే పాదయాత్ర ప్రకటన
- నారాయణపురం నుండి పాదయాత్ర ప్రారంభం



## గేటు తెచ్చిన చేటు

ఖమ్మం జిల్లా రాజకీయ చరిత్రలో గతంలో ఏ నాయకుడికి దక్కనంతగా ప్రజల అభిమానాన్ని చూరగొన్న పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అదే ఇప్పుడు ఒకింత అహాన్ని తెచ్చి పెట్టింది. ఎదిగే కొద్దీ ఒదిగి ఉండాలన్న పెద్దల మాటను మనసా వాచా నమ్మిన పొంగులేటి నోట ఎదిగిన మాటలు ఎవరికీ రుచించడం లేదు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒకటి రెండు నియోజకవర్గాల్లో తప్ప అధికార పార్టీ ప్రజా ప్రతినిధులను ప్రజలు తిరిగి ఆశీర్వదించే అవకాశాలు తక్కువగా ఉన్న నేపథ్యంలో పొంగులేటికి ఇది కలిసొచ్చే అంశమే అయినా ఒక్క బీఆర్ఎస్ ఎమ్మెల్యేను కూడా అసెంబ్లీ గేటు తాకనివ్వనని ఆయన చేసిన శపథమే ఆయనను ఇప్పుడు ఇరకాటంలో పెట్టింది.

# 1956-2023

### 67ఏళ్లుగా అరుణ పతాక ఆవిష్కరణ

### అనారోగ్యాన్ని లెక్క చేయక ఉద్యమ స్ఫూర్తిని చాటిన పువ్వాడ

వివరాలు 2లో..



అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండగడుతూ సృజనాత్మకతతో ముందుకు సాగుతున్నవార్త 27వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి హార్దిక శుభాకాంక్షలు..



చల్లా ప్రసాద్ గారు
తహశీల్దార్, పినపాక మం॥

## కేసీఆర్‌కు రైతుల.. ఉసురు తగులుతుంది



- రైతుల ఆగ్రహానికి బీఆర్ఎస్ కొట్టుకుపోవడం ఖాయం
- రాష్ట్రంలో 2వేల కొనుగోలు కేంద్రాలు కూడా తెరవలేదు
- వైఎస్ఆర్ టిపి రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల

ఖమ్మం రూరల్, ప్రభాతవార్త

అకాల వర్షానికి తడిచి ధాన్యం మొలకలు వస్తున్నా చోద్యం చూస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రైతుల ఉసురు తగిలి తీరుతుందని వైఎస్ఆర్ టిపి రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. రాష్ట్రంలో ఏడు వేల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని చెప్పి ఇప్పటి వరకు రెండు వేల



2లో...

అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండగడుతూ సృజనాత్మకతతో ముందుకు సాగుతున్నవార్త 27వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి హార్దిక శుభాకాంక్షలు..

వార్త 27వ వార్షికోత్సవం 2023

మండలపరిషత్ అభివృద్ధి అధికారి పినపాక

ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది

# ముహూర్తం మే 15న?

(మొదటి పేజీ తరువాయి..)

తన రాజకీయ భవితవ్యంపై ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంకా సందిగ్ధంలోనే ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరికతో ఖమ్మం జిల్లాలో తిరుగులేని విజయాలు నమోదు చేసుకునే అవకాశాలున్నా రాష్ట్రంలో ఆ పార్టీ అధికారంలోకి వస్తుందా అన్న అనుమానాలు ఆయనను వెంటాడుతూనే ఉన్నాయి. జిల్లాకో మూడు గ్రూపులుగా ఉన్న కాంగ్రెస్ బలమైన ప్రత్యర్థి బీఆర్ఎస్‌ను ఎదుర్కొని నిలబడగలదా అన్న అనుమానాలు ఆయనను చుట్టుముడుతున్నాయ. మరో వైపు కేంద్రంలో మరోసారి బీజేపీ విజయం తథ్యమని సర్వేలన్నీ చెబుతున్న నేపథ్యంలో పొంగులేటి బీజేపీ వైపు మొగ్గు చూపే అవకాశాలున్నా ఖమ్మం జిల్లా నుండి ఒక్క బీఆర్ఎస్ ఎమ్మెల్యేను కూడా అసెంబ్లీ గేటు తాకనివ్వనన్న శపథం ఆ పార్టీ ద్వారా నెరవేరే అవకాశాలు మాత్రం కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో శ్రీనివాసరెడ్డి ఒకింత ఆయోమయంలోనే ఉన్నారు. కాగా ఈ సమయంలోనే కర్ణాటక ఎన్నికలు రావటంతో ఆ ఫలితాల ప్రభావం ఇటు తెలంగాణపై కూడా ఉంటుందని భావిస్తున్న పొంగులేటి ఆ ఎన్నికలనే గీటురాయిగా పెట్టుకున్నట్లుగా కనిపిస్తోంది. కర్ణాటక ఎన్నికలు ఈ నెల 10న జరగనుండగా 13న ఫలితాలు వెలువడనున్నాయి. కర్ణాటకలో గెలిచే పార్టీకే ఫైనల్‌గా పొంగులేటి జై కొట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**పాదయాత్రకు ఏర్పాట్లు :**

పదవిలో ఉన్నా లేకపోయినా ఇనాళ్ళు ప్రజల్లోనే ఉన్న పొంగులేటి రానున్న ఆరు నెలలు కీలకం కానున్న నేపథ్యంలో పూర్తిగా జనంలో ఉండేలా ప్లాన్ చేసుకుంటున్నారు. ఈ నెల 8నఖమ్మం నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళన సభ ఉండే అవకాశాలుండగా ఆ వేదిక నుండే పాదయాత్ర ప్రకటన చేయనున్నట్లు తెలుస్తోంది. కల్లూరు మండలం నారాయణపురం నుండి ప్రారంభం కానున్న ఈ పాదయాత్ర ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రతి మండలాన్ని కలుపుతూ సాగనుంది. ఒక్కో మండలంలో ఐదురోజుల పాటు పాదయాత్ర సాగేలా ప్లాన్ చేస్తుండగా ఆయన పాదయాత్ర చేసే గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తీర్చేలా ఇప్పటికే ఒక ప్రత్యేక బృందం సమస్యలను గుర్తించే పనిలో నిమగ్నమైనట్లు సమాచారం. అయితే పాదయాత్ర ప్రారంభానికి మునేపే పొంగులేటి తన రాజకీయ భవితవ్యంపై కీలక ప్రకటన చేసే అవకాశాలు లేకపోలేదు. ఈ నెల 15 నుండి 20 లోపు పొంగులేటి నోట స్పష్టమైన నిర్ణయం వెలువడే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.

## గేటు తెచ్చిన చేటు

ప్రజలు చెప్పాల్సిన తీర్పును పొంగులేటి తన భుజస్కందాలపై వేసుకోవడంతో నేను చెప్పిందే వేదం అన్న ధోరణి ఆయన మాటల్లో ధ్వనించింది. రాజకీయ అణచివేతకు గురయ్యే నేతలకు అండగా నిలవడం ఖమ్మం జిల్లా ప్రజా చైతన్యానికి నిదర్శనం కాగా ఇప్పుడు అలా కాకుండా తీర్పును పొంగులేటి తన చేతుల్లోకి తీసుకొని మాట్లాడటం అందరిని విస్మయానికి గురి చేసింది. ఫలితంగా ఇప్పటి వరకు ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటున్న అధికార పార్టీ శాసనసభ్యుల పట్ల కూడా అదే ప్రజల్లో ఎంతో కొంత సానుభూతి వ్యక్తమయ్యే పరిస్థితి నెలకొంది. మరో వైపు బీఆర్ఎస్ పార్టీ తరుపున ఒక్క ఎమ్మెల్యేను కూడా అసెంబ్లీ గేటు తాకనివ్వనని పొంగులేటి చేసిన శపథం ఆయనకే ఇప్పుడు అడ్డుగోడగా మారింది. ప్రధానంగా జిల్లాలో పదికి పది సీట్లు గెలవడం అన్నది అసాధ్యమే అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ గట్టిగా కష్టపడితే ఆ మేరకు ఆశాజనకమైన ఫలితాలు వచ్చే అవకాశాలున్నాయి. పొంగులేటి బీజేపీలో చేరితే జిల్లాలో ఆయన చేసిన శపథం ఏ మాత్రం నెరవేరే అవకాశమే లేదు. ఈ నేపథ్యంలో తాను చేసిన శపథం నెరవేరాలంటే పొంగులేటి కాంగ్రెస్ వైపు వెళ్ళడం అనివార్యంగా మారింది. ఇదే అదునుగా రేణుకాచౌదరి వంటి కాంగ్రెస్ సీనియర్ నేతలు అప్పుడే ఎత్తి పొడుపు మాటలు మాట్లాడటం అయినా పొంగులేటికి మరో దారి లేకపోవడం ఆయన స్వయంకృతాపరాధంగా చెప్పవచ్చు. ఒక వేళ కాంగ్రెస్‌లో చేరాల్సి వచ్చినా రాష్ట్రంలో కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రి కానివ్వబోమని ఆయన చేసిన శపథం ఏ మేరకు ఫలిస్తుందో వేచిచూడాల్సి ఉంది.



# 1956-2023

ఖమ్మం, ప్రభాతవార్త

అనారోగ్యాన్ని సైతం లేక చేయక సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు తమ ఉద్యమ కర్తవ్యాన్ని నిర్వర్తించారు. 1938లో జన్మించిన పువ్వాడ తన 18వ ఏట 1956లో కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించారు. విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించి న పువ్వాడ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తూనే ఉద్యమ అవసరాల దృష్ట్యా ఆనాటి భద్రాచలం తాలూకాలో కమ్యూనిస్టు పార్టీ పూర్తి కాలపు కార్యకర్తగా పనిచేసేందుకు వచ్చారు. న్యాయవాది వృత్తి వదలి పూర్తిగా రాజకీయాల్లోకి వచ్చిన పువ్వాడ 1956 మొదలు ప్రతి మేడే ఉత్సవాల్లోనూ ఎక్కడో ఒక చోట పాల్గొని పార్టీ పతకాన్ని ఆవిష్కరించేవారు. ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురైన పువ్వాడ కోలుకున్న తరువాత విశ్రాంతి అవసరం అని వైద్యులు చెప్పడంతో బయటకు రాలేని పరిస్థితి ఏర్పడింది. కాని నా 95 ఏళ్ళ జీవితంలో 1956 నుంచి ఇప్పటి వరకు ఒక్కసారి కూడా మేడే ఉత్సవాలలో పాల్గొనకుండా ఉండలేదు. నేను ఎట్టి పరిస్థితిలోనూ ఖమ్మంలో 137వ మేడే ఉత్సవాల్లో పాల్గొని పార్టీ పతకాన్ని ఆవిష్కరించాలని కుటుంబ సభ్యులకు చెప్పారు. వైద్యులు, కుటుంబ సభ్యులు పువ్వాడకు నచ్చచెప్పేందుకు ఎంత ప్రయత్నించినా పువ్వాడ అంగీకరించలేదు. అరుణ పతకాన్ని ఆవిష్కరించాల్సిందేనని పట్టుబట్టి అనారోగ్యాన్ని సైతం లెక్క చేయక సోమవారం ఖమ్మంలోని సిపిఐ కార్యాలయంలో మేడే పతకాన్ని ఆవిష్కరించి తన ఆకాంక్షను నెరవేర్చుకున్నారు. మలి దశ ఉమ్మడి ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతగా సుదీర్ఘ కాలంగా ప్రజా ప్రతినిధిగా పనిచేసిన పువ్వాడ మేడే సందర్భంగా కమ్యూనిస్టు పార్టీ పట్ల, ఎర్రజెండా పట్ల తన అంకితభావాన్ని చాటుకున్నారు. స్వల్ప విరామం తరువాత పార్టీ కార్యాలయానికి వచ్చిన పువ్వాడ తనకు స్వాగతం పలికేందుకు వచ్చిన వందలాది మంది కార్యకర్తలను పేరు పేరున పలుకరించారు.

# కేసీఆర్‌కు రైతుల ఉసురు తగులుతుంది

(మొదటి పేజీ తరువాయి..)

కేంద్రాలు కూడా తెరవలేదని విమర్శించారు. సోమవారం ఖమ్మం రూరల్‌లోని క్యాంపు కార్యాలయంలో మేడే సందర్భంగా జెండాను ఆవిష్కరించిన ఆమె అనంతరం కూసుమంచి మండలంలోని పాలేరులో పంటను కోల్పోయిన రైతులను పరామర్శించారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకపోవటంతో బస్తాల్లో నింపిన ధాన్యం తడిసి పోతుందన్నారు. తరుగు పేరుతో పెద్ద దోపిడి జరుగుందని,క్వింటాకు రూ.10 కిలోల తాలు తియ్యడం ఏమిటని వైఎస్ షర్మిల ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో రోడ్ల మీద ఎక్కడ చూసిన ధాన్యం కనిపిస్తుందని, పండించడం వరకు రైతు బాధ్యత అని, రైతు పంటను కొనవల్సిన బాధ్యత సర్కార్‌పై ఉందన్నారు. ఆరుగాలం పంట పండిస్తే రైతుకు భరోసా లేదని,ఇక పొలాల్లోనే అకాల వర్షాలకు ధాన్యం రాలిపోయిందని కేసీఆర్ పాలనలో రైతుకు విలువ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత నెల రోజులుగా వడ్లను అధికారులు కొనుగోలు చేయడం లేదని షర్మిల ఎదుట రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుబంధు రూ.5 వేలు ఇచ్చి పరిహారం ఇవ్వకపోతే ఎలా అని, రైతుల ఉసురు కేసీఆర్‌కు తగులుతుందని షర్మిల తెలిపారు. రాష్ట్రంలో ఏడు వేల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని ప్రభుత్వం చెప్పిందని, కనీసం రెండు వేల కేంద్రాలు కూడా తెరవలేదన్నారు. రాష్ట్రంలో ఈ సారి 56 లక్షల ఎకరాల్లో వరి పంట



సాగయ్యిందని కోటి 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అయ్యిందన్నారు. కానీ ఇప్పటి వరకు కొన్నది కేవలం 5 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమేనని, ఇదే ఖమ్మం జిల్లాలో 230 కేంద్రాలు తెరిచాం అని ప్రభుత్వం చెప్పిందని కేవలం 15 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ నత్తనడకన సాగుతుందని, కేసీఆర్ ప్రభుత్వానికి రైతులు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని, పండగలా ఉన్న వ్యవసాయాన్ని దండగ చేశాడన్నారు. వెంటనే వడ్లను కొనుగోలు చేయాలని, తడిసిన ధాన్యాన్ని మొత్తం కొనాలని, తరుగు పేరుతోజరుగుతున్న దోపిడిని అరికట్టాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ డిమాండ్ చేస్తుందని షర్మిల అన్నారు.

# ప్రజా వినతుల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలి

## గ్రీవెన్స్‌డేలో జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్

**ఖమ్మం, మే 1, ప్రభాతవార్త:**

ప్రజా వినతుల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యలయ సముదాయాల భవనంలో సమావేశమందిరంలో నిర్వహింఇన గ్రీవెన్స్‌డేలో అర్జిదారులు సమర్పించిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ పరిశీలించి తగు చర్యల నిమిత్తం సంబంధిత అధికారులను ఆదేశించారు. చింతకాని మండలం బస్వాపురం గ్రామానికి చెందిన చెన్నారెడ్డి తనకు రామకృష్ణాపురం రెవెన్యూ పరిధిలో వారసత్వంగా వచ్చిన భూమి దరణి పోర్టల్‌లో నమోదు కాలేదని, అట్టి విషయంలో తనకు న్యాయం చేయాలని అంజేసినటువంటి దరఖాస్తు పరిశీలన నిమిత్తం దరణి ఒ.ఎస్.డి. ని ఆదేశించారు. ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామానికి చెందిన షేక్. అప్జల్‌బి తనకు సర్వే నెంబర్ 235/ ఆ లో 35 కుంటల భూమి ఉందని, అట్టి భూమికి సంబంధించి బ్లాక్ లిస్ట్‌లో చూపించడం జరుగుతుందని అట్టి బ్లాక్ లిస్టును తొలగించగలరని దరఖాస్తు సమర్పించగా, ఇట్టి దరఖాస్తును పరిశీలించి



తగు చర్యలు చే ప ట్టాలని అర్బన్ తహశీల్దార్‌ను పీవో ఆదేశించారు. చింతకాని మండలం అనంత సాగర్ గ్రామనికి చెందిన ఇటికరాళ్ల లెనిన్ తనకు గుండె జబ్బు చేసి తీవ్ర అనారోగ్యానికి గురికావడం వల్ల వైద్య చికిత్స పొందుతున్నాని, తనకు దళిత బంధు పథకం కింద మంజూరైన పాడిగేదల నిర్వహణ సాధ్యం కానందున మరొక యూనిట్‌ను మంజూరు వందనం గ్రామానికి చెందిన నారపోగు ఉమాశేఖర్ తాను దళిత బంధు కింద సర్టిఫికెట్స్, సర్జికల్స్ యూనిట్‌కు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని అట్టి యూనిట్‌ను త్వరితగతిన మంజూరు చేయించగలరని దరఖాస్తు సమర్పించగా, అట్టి దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం ఎస్సీ కార్పొరేషన్ ఇడి.కి పీవో ఆదేశించారు. ఖమ్మం 1వ డివిజన్‌కై కొండాయిగూడెం నుంచి బోడ రవికుమార్, కొండాయిగూడెం కాశీ విశ్వేశ్వరస్వామి వారి దేవస్థానం కింద దేవుని మాన్యం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఐడిఓసి ప్రాంగణం వెనుక భాగాన పార్కింగ్ ప్రాంతంలో వాహనాలకు షెడ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రతి గురువారం ఐడిఓసి కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఉదయం 9. గంటలకు పరిసరాల పరిశుభ్రత, క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు.తమకు కేటాయించిన కార్యాలయ భవనాన్ని పరిశుభ్రంగా ఉండేలా పర్యవేక్షించాలన్నారు. ప్రతి కార్యాలయాన్ని ఉన్నతాధికారులు సందర్శించి సిబ్బంది విధులు నిర్వహణ, సమయ పాలనను పర్యవేక్షించాలన్నారు. ఖమ్మం జిల్లాకు మంజూరైన వైద్య కళాశాలలో 100 అడ్మిషన్లకు సంబంధించిన ప్రక్రియను కల్పించవలసిన అన్ని ఏర్పాట్లును సిద్దం చేసుకోవాలన్నారు. ఆయా శాఖలకు సంబంధించిన కోర్టు కేసులను త్వరిత గతిన పరిష్కారానికి కౌంటర్,అఫిడవిట్లు దాఖలు చేయడం కేసు ముగిసే వరకు ఏ స్థాయిలో ఉన్న సమాచారాన్ని పర్యవేక్షించాలన్నారు. అధనపు కలెక్టర్ స్నేహలత, ఎన్. మధుసుధన్, జిల్లా రెవెన్యూ అధికారి శిరీష, ఆర్‌డిఓ రవీంధ్రనాథ్, వివిధశాఖల జిల్లా అధికారులు, తదితరులు గ్రీవెన్స్‌డేలో పాల్గొన్నారు.

## గ్రామగ్రామాన ఎగిరింది కార్మికజెండా



మహబూబాబాద్ రూరల్, మే1, ప్రభాతవార్త

కార్మికుల హక్కుల సాధన కోసం ప్రతి కార్మికుడు సంఘాలతో కలసి ఉద్యమించాలని సిపియం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గునిగంటి రాజన్న అన్నారు. సోమవారం మండలంలోని మాదాపురం గ్రామంలో సిపియం, సిఐటియు అనుబంధ సంఘాల మండలశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికుల కష్టాన్ని, శ్రమను కొంతమంది పెట్టుబడి వ్యవస్థ యాజమాన్యం దొచుకుంటున్నారని, 12గంటల వరకు కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకోవడం, తక్కువ వేతనాలు ఇవ్వడం ఇలాంటి సమయాల్లో ప్రతి కార్మికుడు హక్కుల అమలు కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమంలో సిపియం మండల కార్యదర్శి దుడ్డెల రాంమూర్తి, నాయకులు చేపూరి గణేష్, బ్రహ్మం, నూకల లింగన్న, మధు, శ్రీనివాస్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కంబాలపల్లిలో.: మండలంలోని కంబాలపల్లి, బొడగుట్టతండా గ్రామాలల్లో భారత కార్మిక సంఘాల సమైక్య ఆధ్వర్యంలో కార్మికులు ర్యాలీ నిర్వహించి జెండాలు ఎగురవేశారు. అనంతరం ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి హలావత్ లింగ్యానాయక్ మాట్లాడుతూ.. భవన నిర్మాణకార్మికుల శ్రమదోపిడి, పెట్టుబడి వ్యవస్థ చేస్తుందని కార్మికులకు పనికితగిన వేతనాలు ఇవ్వకుండా శ్రమదోపిడి చేస్తూ కార్మికులను బానిసలుగా చూస్తున్నారని పెర్కొన్నారు. అందుకే ప్రపంచ వ్యాప్తంగా కార్మికలోకం హక్కుల సాదన కోసం ఉద్యమబాట పట్టారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి జబ్బార్, నాయకులు కాడబోయిన శ్రీశైలం, ఎండి బాబన్న, ఇమామ్‌పాషా, సురేష్, పురుషోత్తం, శ్రీనివాస్, యాకుబ్‌పాషా, యాకయ్య, భద్రయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

మహబూబాబాద్, మే1, ప్రభాతవార్త



జిల్లాలో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సంబందిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 234ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో 3వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు 50టార్పలిన్‌లు, 3వేల నుండి 5వేల లోపు కేంద్రాలలో 70, అంతకు మించి కొనుగోలు కేంద్రాలలో 100టార్పలిన్‌లు అందుబాటులో ఉంచాలన్నారు. గన్ని బ్యాగులు సిద్దంగా పెట్టుకోవాలని సివిల్‌సప్లై అధికారిణిని ఆదేశించారు. సంబందిత అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో 120, ఐకెపి ఆధ్వర్యంలో 48, మొక్కజొన్న కొనుగోలుకు 6కేంద్రాలు ఏర్పాటు చేసినందున రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమీక్షలో ఆర్డివో కొమురయ్య, డిఆర్‌డివో సన్యాసయ్య, అధికారులు ఛత్రునాయక్, సూర్యనారాయణ, ఖుర్షిద్, నర్సింగరావు, కృష్ణవేణి, సమ్మయ్య, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశనుండే ట్రాఫిక్ నియమాలు నేర్చుకోవాలి

వరంగల్ ప్రభాతవార్త మే 01:

విద్యార్థి దశనుంఢే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు నేర్చుకోవాలని వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి.బాబులాల్ అన్నారు. సోమవారం మామునురు పిటిసిలోని 10(టి) బెటాలియన్ కు చెందిన 230 మంది ఎన్.సి.సి విద్యార్థులకు ట్రాఫిక్ అవగాహన సదస్సు నిర్వహించారు. వాహనాలు నడిపే క్రమంలో హెల్మెట్ నెంబర్ ప్లేట్స్ తప్పకుండ ఉపయోగించు కోవాలన్నారు. మైనర్ డ్రైవింగ్ చేయకూడదని, కాంటాక్ట్, నాన్ కాంటాక్ట్ కేసుల గురించి, సిసి కెమోరాల పనిరాల గురించి, కార్‌ట్రోల్ సెంటర్ గురించి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలపై ప్రయాణం చేస్తే ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పో వలసి వస్తుందన్నారు. సరైన ధ్రువ పత్రాలు లేనిపక్షాన పెనాల్టీలు కట్టాల్సి వస్తుందని జైలు శిక్షలు పడేఅవకాశం ఉందని హెచ్చరించారు,

## వైరా రిజర్వాయర్‌లో పడి అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



వైరా, మే01,ప్రభాతవార్త:

వైరా రిజర్వాయర్‌లో అనుమానస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతిచెందాడు. రిజర్వాయర్‌లో చేపల వేటకు వెళ్లిన మత్స్యకారులు రిజర్వాయర్ ట్యాంక్‌బండ్ సమీపంలో ఓ వ్యక్తి మృతదేహం నీటిపై తేలి ఆడుతుండగా మత్స్యకారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న కొణిజర్ల పోలీసులు మత్స్యకారులతో మృతదేహాన్ని బయటకు తీసి మృతుని యొక్క వివరాలు తెలుసుకున్నారు. మృతుడు వైరా మున్సిపాలిటీకి 15వ వార్డు దిద్దిపూడి గ్రామానికి చెందిన కలక పుల్లయ్యగా గుర్తించారు. మృతుని విషయంపై కుటుంబీకులు సమాచారం అందిం చారు. కుటుంబీకులు అనుమానసనపద మృతిగా పోలీసులకు ఫిరానయదు చేశారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి పోస్టుమార్టంకు తరలించారు.

## కార్మిక చట్టాల పరిరక్షణకై పోరాడుదాం



కురవి, మే1, ప్రభాతవార్త

ప్రపంచ కార్మికదినోత్సవం మేడే స్ఫూర్తితో కార్మిక చట్టాల పరిరక్షణకై సమరశీల ఉద్యమాలు నిర్వహించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మేడే ఉత్సవాలను మండలకేంద్రంలో సిపిఐ, ఎఐటియుసిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 8గంటల పనిదినం నేడు తిరిగి 12గంటల పనిదినాలకు మారబోవడం సమ్మె హక్కును కాలరాయడమే అన్నారు. 44కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా కుదించడం కేంద్రప్రభుత్వ ఫాసిస్టు, కార్మిక వ్యతిరేక విదానాలపై మేడే స్ఫూర్తితో ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, నాగేశ్వర్‌రావు, వెంకన్న, సమ్మయ్య, రమేష్, రాంమూర్తి, నర్సయ్య, మహేష్, సత్యం, రవి, అనిల్, విజయ్, వెంకన్న, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## సిపియం ఆధ్వర్యంలో కార్మికదినోత్సవం



కురవి, మే1, ప్రభాతవార్త

ప్రపంచ కార్మికదినోత్సవాన్ని పురస్కరించుకొని మండలకేంద్రంలో సిపిఎం జెండాను మల్లేడి కోటయ్య ఎగురవేయగా, సిఐటియు జెండాను మండల కార్యదర్శి పొతుగంటి మల్లయ్య ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లుపు సుధాకర్, ఆమెడి నాగయ్య, కృష్ణయ్య, దర్గయ్య, కిషన్‌నాయక్, ఉప్పలయ్య, రాములు, పద్మ, తిరుపతి, మురళి, వీరేందర్, శ్రీధర్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో ఇటుక యజమానులు గగ్గోలు

డోర్నకల్,ప్రభాతవార్త

అకాల వర్షం ఇటుక తయారిదారులను నిలువునా ముంచేసింది. ముమ్మరంగా ఇటుక తయారిజరుగుతున్నప్పుడు అకాల వర్షంతో పనులకు తీవ్ర అంతరాయం కలిగిందని ఇటుకతయారిదారులు వాపోతున్నారు. ఇప్పటివరకు ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి ఇటుకలు తడిసి ఉపయోగానికి రాకుండా పోయాయన్నారు. మండలంలో సుమారు 10 కుటుంబాలు ఇటుకబట్టీలపై ఆదారపడి సుమారు 1000మంది జీవిస్తున్నారని తెలిపారు. అకాల వర్షంతో ఇటుకబట్టీ కళ్లంలో ఉన్న ఇటుకలు తడిసి ముద్దయ్యాయని బట్టీ యజమానులు వెంకన్న,రవి శ్రీనివాస్‌లు గగ్గోలు పెడుతున్నారు.

## నేరాలు-దారుణాలు

## ఐకెపి విఓఎల సమ్మెకు నాగమణి సంఘీభావం

అశ్వారావుపేట రూరల్, మే 1 ప్రభాతవార్త:

పలు డిమాండ్‌ల సాధనకై స్తానిక పాత మండల పరిషత్ కార్యాలయం వద్ద ఐకెపి విఓఎలు చేస్తున్న సమ్మె శిబిరాన్ని టిపిసిసి సభ్యురాలు సున్నం నాగమణి సోమవారం సందర్శించారు. విఓఎలకు మద్దతు తెలుపుతూ ధర్నాను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ విఓఎల న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. విఓఎలకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం రూ.26వేలు, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, జాబ్‌కార్డులు, టిఎ డిఎలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మద్దిశెట్టి సత్యప్రసాద్, రాజశేఖర్, కొప్పుల శ్రీను, అన్వర్, శ్రీనివాసరావు, చిలకా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఎంపిపి

అశ్వారావుపేట రూరల్, మే 1 ప్రభాతవార్త:



ఆదివారం రాత్రి నుండి సోమవారం ఉదయం వరకూ విస్తారంగా వర్షం కురిసన నేపథ్యంలో మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పరిశీలించారు. స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఆరబోసిన ధాన్యాన్ని, కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఫోన్ చేసిన నేపథ్యంలో అశ్వారావుపేట సొసైటీ పరిధిలోని ఊట్లపల్లి రోడ్‌లో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించినట్లు తెలిపారు. ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఏ ఒక్కరూ అధైర్య పడవద్దని ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. ఇదే క్రమంలో ఆరబోసిన దాన్యం దగ్గర వర్షపు నీరు నిలవగా వెంటనే స్థానిక రైతుల సహాయంతో నిలిచిన వర్షపునీరు వెళ్ళడానికి గాడికొట్టించి రైతులకు ధైర్యం చెప్పారు.

## వైరా రిజర్వాయర్‌లో పడి వ్యక్తి మృతి

తల్లాడ, మే 1, ప్రభాతవార్త



వైరా రిజర్వాయర్‌లో ఓ వ్యక్తి శవమై తేలాడు. పోలీస్‌లు తెలిపిన కథనం ప్రకారం... కొణిజర్ల మండలం, దుద్దేపూడి గ్రామానికి చెందిన కలక పుల్లయ్య (55) కొడవటమెట్ట రెవెన్యూ పరిధిలోని వైరా రిజర్వాయర్‌లో శవమై కనిపించగా తల్లాడ ఎస్సై సురేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది



పెనుబల్లి రూరల్, మే 1, ప్రబాతవార్త:

గత నాలుగు రోజుల నుంచి పె నుబల్లి మండల కేంద్రంలో జూనియర్ గ్రామ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం శిబిరాన్ని సందర్శించి వారికి పూర్తి మద్దతు తెలియజేశారు. కాంగ్రెస్ యూత్‌నాయకులు పోట్లపల్లి వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యాయ బద్దంగా జరగాల్సిన క్రమ బద్దీకరణ వెంటనే జరపాలని, వారికి పని ఒత్తిడి తగ్గించాలని, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను ప్రజలకు చేరవేసే దారిలో వీరు ప్రభుత్వానికి, ప్రజలక వారధి లాంటి వారని ఈ పంచాయతీ సెక్రటరీ వ్యవస్థలో 60 శాతం మహిళలే ఉన్నారని, వారికి సరైన గౌరవ,మర్యాధ కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వారి ఉద్యోగాలు క్రమ బద్దీకరణ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు బొర్రా శ్రీను, చలమాల రాజ్ కుమార్, వేముల కిరణ్, కాటిమి చెన్నకేశవ తదితరులు పాల్గొన్నారు.






## చర్లలో 137వ మేడే దినోత్సవ వేడుకలు

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండలంలో సోమవారం మేడే దినోత్సవం వేడుకలను 58 కేంద్రాలలో సీపీఐ, ఏఐటీయూసీల ఆధ్వర్యంలో సీపీయం, సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చర్ల సీపీఐ కార్యాలయం వద్ద జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల తాతాజీ, బస్టాండ్ సెంటర్లో ఏఐటీయూసీ జెండాను మండల కార్యదర్శి నూప పోతయ్య, అంబేద్కర్ సెంటర్లో ఏఐటీయూసీ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు పింగళి రాము, గొల్లకట్ట సూపర్ బజార్ సెంటర్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి గుంజి మల్యాద్రి, తేగడలో సీపీఐ రెక్కల రాజారావు, ఏఐటీయూసీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు వాసం నాగేశ్వరరావు కలివేరులో నానిపెళిన భద్రం, ఏఐటీయూసీ జెండాను బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు మామిడిగూడెంలో ఇర్ప రామారావు, దేవరపల్లిలో తెల్లం లక్ష్మీనారాయణ, సుద్దగుంపు సెంటర్లో సర్పంచ్ కారం సమ్మయ్య, జంగాలపల్లిలో ఉప్పలూరి నాగరాజు, చినమిడిసిలేరులో సీతారాములు, బెస్తకొత్తూరులో ఆవుల వెంకటరెడ్డి, నాయకకొత్తూరులో పాలెం సత్యనారాయణ, తిప్పాపురంలో నూప తిరుపతిరావు, లెనిన్ కాలనీలో పూకే గాంధీ, వెంకటచెరువులో సోడి కన్నయ్య, క్రాంతిపురంలో, సవక ఎర్రయ్య, తదితరులు 58 గ్రామాలలో నాయకులు పాల్గొని జెండాలు ఎగురవేశారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం

**-డా.తెల్లం వెంకట్రావు**

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :

భద్రాచలంలోని పొంగులేటి, తెల్లం క్యాంపు కార్యాలయంలో మేడే సందర్భంగా భవన నిర్మాణ కార్మికులు, ట్రేడ్ ఎలక్ట్రికల్ యూనియన్ ప్రెసిడెంట్ చుక్కా సుధాకర్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ .. కార్మికుల సమస్యల మీద అధికార పార్టీ హక్కులను కాలరాస్తుందని ఆరోపించారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు రత్నం రమాకాంత్, మండల నాయకులు బోంబోతుల రాజీవ్, ఎం.డీ.నవాజ్, రత్నం రజనీకాంత్, ట్రేడ్ యూనియన్ నాయకులు చుక్కా సుధాకర్, చీపుర్ల శ్రీనివాస్, రహీం, పుల్లారావు, నాగేంద్ర, నాగు, రవి, దాడి లోకేష్, గాడి విజయ్, ఆకుల వెంకట్, మాచినేని భాను, బందారు అజయ్, ఆకుల రామకృష్ణ, పరమేష్, రౌతుల శ్రీరామ్, బాలరాజు, రమేష్, మహిళా నాయకురాలు జాస్తి గంగాభారతి, పిట్టల లక్ష్మీకాంతం, విజయలక్ష్మి, ఎస్కే రసూల్బీ తదితరులు పాల్గొన్నారు.



# దుమ్ముగూడెంలో ఘనంగా మేడే వేడుకలు

**-పలు పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించుకున్న మేడే వేడుకలు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలో మేడేను సోమవారం వివిధ పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో ములకపాడు గ్రామంలో జిల్లా కోశాధికారి జే.పద్మ జెండాను ఆవిష్కరించారు. అనంతరం



ములకపాడు గ్రామం నుండి లక్ష్మీనగరం ఎస్బీహెచ్ వరకు ర్యాలీగా వెళ్ళారు. అనంతరం బ్యాంకు సమీపంలో వీవోఏ జిల్లా నాయకుదు నాగరాజు అధ్యక్షతన జరిగిన సభలో జే.పద్మ పాల్గొని మాట్లాడుతూ .. కార్మిక సంక్షేమాన్ని విస్మరించిన మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపేంతవరకు కార్మికులు, కర్షకులు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

**-సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో :** దుమ్ముగూడెం మండలంలోని వివిధ గ్రామాలలో సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 137వ మేడే వేడుకలను ఘనంగా నిర్వహించుకన్నారు. సీపీఐ పార్టీ మండల కార్యదర్శి రావులపల్లి రవికుమార్, నర్సాపురం గ్రామంలో జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ .. అమరుల స్పూర్తితో కార్మికుల హక్కుల కొరకు కష్టజీవుల హక్కుల కొరకు భవిష్యత్తు పోరాటాలకు నాంది పలకాలను పిలుపునిచ్చారు. ఎందరో కార్మికుల హక్కుల కోసం ఎందరో తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి పోరాట ఫలితమే మేడే కార్మికుల



పండుగ అని ఆయన అన్నారు. సీపీఐ పార్టీ కార్మికుల హక్కుల కోసం, వారి రక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తుందని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అనేక హక్కులు సాధించుకున్నామని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ కే.ఎల్లారెడ్డి, తాటిపూడి రమేష్, నోముల రామిరెడ్డి, రావులపల్లి పృధ్వీ, కృష్ణ, సురేష్, లక్ష్మణ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

**-బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో :** దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 137వ ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని సోమవారం లక్ష్మీనగరం గ్రామంలోని ఆ పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. కార్మికుల హక్కుల కొరకు చేసిన పోరాటాలు, చిరస్థాయిగా నిలిచిపోతాయని, మేడే రోజున కార్మికులు పండుగలా జరుపుకోవడం, వారు పడ్డ కష్టానికి ప్రతిఫలం అని, తెలంగాణ ప్రభుత్వం కార్మికుల కొరకు అనేక సంక్షేమ పథకాలు చేపట్టిందని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేసులక్ష్మి, కార్యదర్శి కణితి రాముడు, ఎం.డీ.జానిపాషా, తునికి కామేష్, సర్పంచ్ మట్టా వెంకటేశ్వరరావు, దామెర్ల శ్రీనివాసరావు, కొప్పుల సాగర్, మోతుకూరి శ్రీకాంత్, కొడుతూరి నాగరాజు, జెట్టి రామకృష్ణ, కెల్లా శేఖర్, కొత్త మల్లేష్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

**-భవన కార్మికుల ఆధ్వర్యంలో :** దుమ్ముగూడెం మండల భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో మేడే వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ములకపాడు గ్రామం వద్ద ఆ సంఘం మండల అధ్యక్షుడు నారాయణ మేస్త్రీ జెండాను ఆవిష్కరించారు. కార్మికుల హక్కుల కోసం అందరూ కలిసి పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు,



ఈ.రాంబాబు, ఎం.అర్జున్, ఆర్.సుధాకర్, ఎస్.శ్రీను, జీ.సురేష్, జే.కొండా, సీ.హెచ్.శ్రీను, బీ.నాగరాజు, తదితర నాయకులు పాల్గొన్నారు.

**-ప్రజాపంథ ఆధ్వర్యంలో :** సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథ ఆధ్వర్యంలో మండల పరిధిలోని నారాయణరావుపేట గ్రామంలో మేడే వేడుకలు ఘనంగానిర్వహించారు. ఆ పార్టీ మండల కార్యదర్శి సాయన్న జెండాను ఆవిష్కరించారు.

**-టీపీఈటీఎఫ్ ఆధ్వర్యంలో :** మేడేను పురస్కరించుకుని దుమ్ముగూడెం సబ్ స్టేషన్ వద్ద టీపీఈటీఎఫ్ ఆధ్వర్యంలో మేడే జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు రాయపూడి సూరిబాబు మాట్లాడుతూ .. కార్మికులంతా ఐక్యంగా కార్మిక చట్టాల అమలుకు పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముక్కెర రాంబాబు, పూనెం ప్రభాకర్, దిలపాటి రాజు, వందవాను, ప్రసాదరావు, పలువురు ఎలక్ట్రీషియన్లు పాల్గొన్నారు.

# కార్మికులారా .. ఏకంకండి ..

**-మాజీ డీసీసీబీ ఛైర్మన్, సీపీయం సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్**

**-దుమ్ముగూడెంలో ఘనంగా మేడే వేడుకలు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలో సీపీయం పార్టీ ఆధ్వర్యంలో 137వ మేడే వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని ములకపాడు గ్రామంలో సీపీయం పార్టీ



కార్యాలయం వద్ద ఆ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ డీసీసీబీ ఛైర్మన్ యలమంచి రవికుమార్ కార్మిక జెండాను ఆవిష్కరించారు. అనంతరం సీపీయం పార్టీ భద్రాచలం నియోజకవర్గ కో.కన్వీనర్, మండల కార్యదర్శి కారం పుల్లయ్య అధ్యక్షతన జరిగిన మేడే సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ .. ప్రపంచ కార్మికులారా ఏకంకండి .. 8 గంటల పని విధానాన్ని కాపాడుకుందాం .. ఈ దేశంలో బీజేపీ అవలంభిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను మేడే స్పూర్తితో ఉద్యమించాలని, ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. 137 సంవత్సరాల క్రితం జరిగిన పనిగంటలు తగ్గించాలని, శ్రమ దోపిడికి వ్యతిరేకంగా పెద్ద పెద్ద ఫ్యాక్టరీలలో పనిచేసే



కార్మికులు ఆనాడు పెద్ద ఎత్తున ప్రపంచ వ్యాప్తంగా ఉద్యమాలు, ఆందోళనలు చేశారని, దాని ఫలితంగా 8 గంటల పనిదినాన్ని సాధించిన మే 1వ తేదీన మేడే వేడుకలను కార్మికులు, కర్షకులు జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా సభ్యురాలు జే.పద్మ, యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, కొర్సా చిలకమ్మ, బొల్లి సూర్యచంద్రరావు, యలమంచి శ్రీనుబాబు, మర్మం సమ్మక్క, మహ్మద్భేగ్, గుడ్ల సాయిరెడ్డి, గుడ్ల రామ్మోహన్రెడ్డి, గణేష్రెడ్డి, కడ్రి నర్సింహారావు, ఎస్కే హుస్సేన్అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా రెపరెపలాడిన అరుణపతాకం



మధిర, మే1ప్రభాతవార్త

ప్రపంచకార్మికుల దినోత్సవం మేడే ను పురష్కరించుకుని ఆదివారం నియోజకవర్గ కేంద్రం మధిరలో వామపక్షపార్టీలు తెరాస తెలుగుదేశం,కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో పలు కూడళ్ళు, కార్యాలయాల ఆవరణల్లో పతాకావిష్కరణలు చేసారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సంఘటిత, అసంఘటిత కార్మికరంగాలకు చెందిన వారు పట్టణంలో ప్రదర్శన నిర్వహిస్తూ పతాకావిష్కరణల్లో పాల్గొన్నారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో నాయకులు బెజవాడరవిబాబు,చెరుకూరివెంకటేశ్వరరావు,రావ ాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్పార్టీ అనుబంధ కార్మిక సంఘం ఐఎన్టియుసి బాద్యుడు కోరంపల్లిచంటి ఆధ్వర్యంలో పార్టీ మండల,పట్టణకమిటిల నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు మల్లాదిహనుమంతరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.వాసిరెడ్డిరామనాధంతో పాటు పలువురు పాల్గొని పతాకావిష్కరణలు చేసారు. ఆర్టీసి డిపో సమీపంలో ఉన్న ఎంప్లాయీస్యూనియన్ కార్యాలయం ఆవరణలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కె.అరుణకుమారి, గౌ.అధ్యక్షుడు తిమ్మినేనిరామారావు, డివిజన్ మాజీ కార్యదర్శి గడ్డమనుగు మోహన్రావు,సిపిఐ నాయకులు బెజవాడరవిబాబు తదితరులు పాల్గొని పతాకావిష్కరణ చేసారు. అలాగే మడుపల్లి, మల్లారం, తొండలగోపవరం గ్రామాల్లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను నిర్వహించారు. మధిర సబ్డివిజన్ విద్యుత్ కార్మిక సంఘాలు ఐఎన్టియుసి,సిఐటియు ఆధ్వర్యంలో విద్యుత్శాఖ కార్యాలయం ఆవరణలో కార్మికుల సమక్ష్యంలో యూనియన్ల అధ్యక్షులు జి.నరసింహారెడ్డి,జి.గురునాథం పతాకావిష్కరణలు చేసి మేడే వేడుకలు నిర్వహించారు.

## ఘనంగా ఎంఎల్ఏ జన్మదిన వేడుకలు



ఇల్లెందు, మే 1 ప్రభాతవార్త :

శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్ పుట్టిన రోజు సందర్భంగా పట్టణంలో సోమవారం యువత ఆధ్వర్యంలో ప్రధాన రహదారిగుండా బైక్ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంఎల్ఏకు క్యాంపు కార్యాలయంలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇల్లెందు వై అధ్యక్షులు మేరుగు కార్తీక్ యాదవ్ మాట్లాడుతూ ఇల్లెందు నియోజకవర్గ అభివృద్ధి పదంలో నడిపిస్తున్న ఎంఎల్ఏ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాబోయే ఎన్నికల్లో ఎంఎల్ఏగా బానోత్ హరిప్రియను అధ్యదిక మెజారిటీతో గెలిపించడమే మాలక్ష్యమని అన్నారు. ఇల్లెందు అభివృద్ధిలో ముందుకు సాగాలంటే హరిప్రియ నాయక్ గెలవాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వెంకటేశ్వరరావు, యువకులు పాల్గొన్నారు.

## శ్రమశక్తి అవార్డు అందుకున్న రంగనాద్



ఇల్లెందు అర్భన్, మే 1 ప్రభాతవార్త :

మేడే వేడుకలను పురస్కరించుకొని సోమవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో రాష్ట్ర కార్మికశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వేడుకల్లో ఇల్లెందు టిబిజికెయస్ ఉపాద్యక్షులు యస్ రంగనాథ్కు శ్రమశక్తి అవార్డును రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా యస్ రమణ మాట్లాడుతూ తన పదవికి న్యాయం చేసేందుకే కార్మిక సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం కృషిచేసినందుకు ఈ గుర్తింపు ప్రభుత్వం నుండి లభించిందని అన్నారు. కార్మిక సమస్యల పరిష్కారం కొరకు సహాయసహకారాలు అందించిన ప్రతీ ఒక్కరికి దన్యవాదాలు తెలిపారు. ప్రత్యేకంగా ఎంఎల్ఏ బానోత్ హరిప్రియ టిబిజికెఎస్ గౌరవ అధ్యక్షురాలు, ఎంఎల్సి కల్వకుంట్ల కవిత, టిబిజికెఎస్ అధ్యక్షులు బి వెంకట్రావ్, ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, మల్లయ్యలకు దన్యవాదాలు తెలిపారు.

## ఎమ్మెల్యే హరిప్రియ జన్మదిన వేడుకలు

**కామేపల్లి, మే 1 ప్రభాతవార్త:** ✓ కామేపల్లిలో ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ జన్మదిన వేడుకలను సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అభిమానులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు అంతోటి అచ్చయ్య, బానోత్ సునీత, ౧ ధని యాకుల హన్మంతరావు,సర్పంచ్ అజ్మీరా రాందాసు మూడు క్రిష్ణప్రసాద్, బానోత్ రాందాసు,అజ్మీరా రాజు,తీర్దాలచిదంబరరావు,మల్లెంపాటి శ్రీనివాస రావు బత్తుల పుల్లయ్య,కన్నమాల రాంబాబు, గండమాల చందర్రావు, ఎల్లమద్ది నరసింహారావు,గుండ్ల రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల పరిరక్షణకై ఉద్యమించాలి



గుండాల, మే 1 ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం కార్మికులపట్ల చిన్నచూపు చూడడం సరైందికాదని ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై కార్మికుల హక్కుల పరిరక్షణకై ప్రతీ ఒక్కరూ ఉద్యమించాలని ఎంపిపి ముక్తి సత్యం అన్నారు. మండల కేంద్రంలో సోమవారం మేడే సందర్భంగా జెండాను ఎగరవేసి అమరులకు నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ 1886లో చికాగో అమరవీరుల రక్త తర్పణంతో సాధించుకున్న హక్కులను నేడు మన దేశంలో కేంద్రంలో మోడీ సర్కారు 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్లుగా మార్చేసి కార్మికుల హక్కులను హరించివేసారని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించి కార్పోరేట్ కంపెనీలకు, బడా పారిశ్రామిక వేత్తలకు కట్టబెడుతున్నారని విమర్శించారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, స్కీమ్ వర్కర్లందరిని పర్మినెంట్ చేయాలని కనీస వేతనాన్ని అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోరం సీతారాములు, ఉప సర్పంచ్ మానాల ఉపేందర్, గడ్డం లాలయ్య, లాలు, వై వెంకన్న, అశోక్, నాగరాజు, నరేశ్, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం ఏర్పాటు అభినందనీయం :

ఇల్లెందు, మే 1 ప్రభాతవార్త :



తలసేమియా బాధితులకురక్తదాన శిభిరాన్ని యూత్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఇల్లెందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్ అన్నారు. ఎంఎల్ఏ హరిప్రియ నాయక్ జన్మదిన సందర్భంగా ఇందిరా నగర్ గ్రామపంచాయితీ వార్డుమెంబర్ నీలం రాజశేఖర్ ఆధ్వర్యంలో యువత తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నపిల్లల కోసం రక్తదాన శిభిరాన్ని సోమవారం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంఎల్ఏ హరిప్రియ నాయక్ పాల్గొని రక్తదాన శిభిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇందిరా నగర్ గ్రామ పంచాయితీ పరిధిలో నా పుట్టిన రోజు సందర్భంగా 50 మంది యువకులు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు రక్తం అవసరం ఉండటంతో ఈ శిబిరం ద్వారా సేకరించిన రక్తాన్ని వారికి అందజేయడం హర్షించదగ్గ విషయమన్నారు. యువత ఇలాంటి సేవాకార్యక్రమాలు భవిష్యత్తులో మరెన్నో చేయాలని ఇకపై తనవంతు సహాయ సహాకారాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్, చెంద్రశేఖర్, సంతోష్, గౌతమ్, శ్రీనివాస్, సాగర్, రాహుల్, సోను, కరీం, చింటు, లోకేశ్, గణోశ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.




## మధిర జూ.సివిల్జడ్జి బదిలీ



మధిర,మే1ప్రభాతవార్త

మధిర ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి డి.ధీరజ్కుమార్ బదిలీ అయ్యారు. ఈయన రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ జూనియర్ సివిల్జడ్జిగా నియమితులయ్యారు. ఈమేరకు రాష్ట్రవ్యాప్తంగా హైకోర్టు రిజిస్ట్రార్ పలువురు జడ్జిలను బదిలీ చేస్తూ ఆదివారం రాత్రి ఉత్తర్వులు జారీచేసారు. బదిలీ అయిన ఈయన స్ధానంలో మరొకరికి ఇంకా పోస్టింగ్ ఇవ్వలేదు. కాగా సోమవారం కోర్టు హాల్లో మధిర బార్ ఆసోసియేషన్ న్యాయవాదులు జడ్జి ధీరజ్కుమార్కు ఘనంగా వీడ్కోలు పలికారు. అలాగే మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ ఒడ్డేపల్లి మురళి తో పాటు మధిరటౌన్,రూరల్,ఎర్రుపాలెం ఎస్ఐలు ఆయనను దుశ్శాలువాతో సన్మానించి వీడ్కోలు పలికారు.

## వినాయకగుడి చైర్మన్గా 'బాణాల'

మధిరటౌన్,మే1ప్రభాతవార్త



మధిర పట్టణంలోని ప్రధానవీధిలో ఉన్న వినాయకుని గుడికి ధర్మకర్తల కమిటి చైర్మన్గా బాణాల శంకరాచారిని నియమించారు. ఈమేరకు దేవాదాయధర్మాదాయ శాఖ నుండి సోమవారం ఉత్తర్వులు అందాయి. మండల టిఆర్ఎస్పార్టీలో కొనసాగుతున్న శంకరాచారి పార్టీ బాద్యతల్లో కీలకంగా వ్యవహరిస్తున్నాడు. తనకు ఈబాద్యతను అప్పగించేందుకు కృషిచేసిన జడ్పీచైర్మన్ లింగాలకమల్రాజ్కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 3నతాను ఆలయకమిటిసభ్యులు బాద్యతలను చేపట్టనున్నట్లు తెలిపారు.

## కార్యదర్శులకు నందినీ సంఘీబావం



మధిర,మే1ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం తెలంగాణ పబ్లిక్సర్వీస్కమీషన్ ద్వారా రిక్రూట్మెంట్ చేసిన జూ.పంచాయితీ కార్యదర్శుల న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యే భట్టివిక్రమార్క సతీమణి మల్లునందిని ప్రభుత్వాన్ని డిమాండ్చేసారు. సోమవారం మండలపరిషత్ కార్యాలయం ఎదురుగా మూడురోజులుగా సమ్మెలోబాగంగా నిరసనదీక్షలను చేస్తున్న పంచాయితీ కార్యదర్శులకు ఆమెతో పాటు కాంగ్రెస్నాయకులు సూరంశెట్టికిశోర్,బాలరాజు, కర్నాటిరామారావు తదితరులు సంఘీబావం ప్రకటించారు. ఈసందర్భంగా నందినీ మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడితే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగౌతాయని ఆశించిన యువతకు 9ఏళ్ళకాలంగా తీవ్రనిరాశే ఎదురౌతున్నదన్నారు.

నిబంధనల మేరకు నియామకాలు చేపట్టిన పంచాయితీ కార్యదర్శుల విషయంలో వారి శ్రమను దోపిడి చేస్తూ న్యాయపరంగా చేపట్టాల్సిన ఉద్యోగరెగ్యూలరైజేషన్పై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వీరి న్యాయమైన సమస్యలను పరిష్కరించేందుకు తక్షణచర్యలు చేపట్టాలని డిమాండ్చేసారు.




## నూతన సచివాలయం తెలంగాణ ప్రగతికి చిహ్నం

*కొత్తగూడెం టౌన్, మే 1 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ఆదివారం ప్రారంభమైన తెలంగాణ సచివాలయం భవనం రాష్ట్రంలో ఈ శతాబ్దాపు అద్భుతమైన కట్టడం అని జిల్లా బీఆర్ఎస్ అధికార ప్రతినిధి సేక్ అన్వర్‌పాషా అన్నారు. మాటలతో వర్ణింపలేని వమా అద్భుత పనితనంతో భవనం నిర్మాణం జరిగిందని, సీఎం కేసీఆర్ దార్శనీకతకు ఈ భవనం నిలువెత్తు నిదర్శనం అన్నారు. కేంద్రం నిర్మిస్తున్న నూతన పార్లమెంట్ భవనం కంటే విశాలమైన ఈ భవనంలో అక్కడ కూడా లేని ఎన్నో అత్యాధునిక వసతులు ఉన్నట్లు తెలిపారు. ఇంతటి సువిశాలమైన మహోన్నత భవనాన్ని ఇంత తక్కువ వ్యవధిలో నిర్మించడం అన్నది సీఎం కేసీఆర్ ముందస్తు ప్రణాళికలకు, నిరంతర పర్యవేక్షణకు నిదర్శనం అన్నారు.

## కార్మిక, కర్షకుల పక్షాన పోరాడేది కాంగ్రెస్ : ఎడవల్లి

*కొత్తగూడెం టౌన్, మే 1 - ప్రభాతవార్త:*




కార్మిక, కర్షకుల పక్షాన ఉండి పోరాటం చేసేది కాంగ్రెస్ పార్టీయేనని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా కార్మిక, కర్షక, కష్టజీవులకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగూడెంలోని ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో ఆయన జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమలో కాంగ్రెస్ నాయకులు బొమ్మిడి మల్లికార్జున్, ఆంతోటి పాల్, ఆల్బర్ట్, కొప్పుల రమేష్, సునీల్, అక్బర్, భూక్యా శ్రీనివాస్, కొండ వెంకన్న గౌడ్, శనగ లక్ష్మణ్, మొద్దు శ్రీనివాస్, పవన్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## శ్రమశక్తి అవార్డు అందుకున్న కాపు కృష్ణ

*కొత్తగూడెం మున్సిపాలిటీ, మే 1 - ప్రభాతవార్త:*

కష్టానికి ఫలితం దక్కిందని, అవార్డు రావడం నా బాధ్యతను మరింత పెంచిందని టీబీజీకేఎస్ 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ అన్నారు. మేడే సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మేడే సందర్భంగా శ్రమశక్తి అవార్డును ఆయన అందుకున్నారు. నిత్యం ప్రజలకు సింగరేణి ఉద్యోగులకు అందుబాటులో ఉండే నిరాడంబరుడు ఆపద వస్తే ఏ సమయంలోనైనా నేనున్నానని స్పందించే నాయకుడు తెలంగాణ ఉద్యమకారుడు గత 20 సంవత్సరాల నుంచి తెంగాణ బొగ్గుగని కార్మిక సంంఘంలో సేవలు అందిస్తున్న 11మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించే మేడే దినోత్సవం నాడు శ్రమశక్తి అవార్డుతో కాపుకృష్ణను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




## కార్మిక శ్రేయస్సే ధ్యేయంగా కేసీఆర్ పాలన సాగిస్తున్నారు

**- ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**



*పాల్వంచ, మే 1 - ప్రభాతవార్త:*

కార్మిక శ్రేయస్సే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా సోమవారం పాల్వంచ నటరాజ్ సెంటర్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆద్వర్యంలో, కేఎస్‌పీ రోడ్‌లోని సబ్ స్టేషన్ ఎదురుగా మున్సిపల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేడే వేడుకల్లో పాల్గొని జెండా ఎగురవేశారు. రాష్ట్రంలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న 5544 మంది కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేస్తూ సీఎం కేసీఆర్ ఫైల్‌పై సంతకం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, కొత్వాల శ్రీనివాసరావు, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, కిలారు నాగేశ్వరరావు, మహిపతి రామలింగం, బేతంశెట్టి విజయ్, కాంపెల్లి కనకేష్, కనగాల నారాయణరావు, కాల్వ ప్రకాశరావు, మల్లెల శ్రీరాంమూర్తి, పూసల విశ్వనాథం, భూక్యా రాంబాబు, మండె వీరహన్మంతరావులు పాల్గొన్నారు.

## భారీ ప్రదర్శనతో మేడే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వనమా



*కొత్తగూడెం, మే 1 - ప్రభాతవార్త:*

138వ మేడే వేడుకలను ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 20 చోట్ల జెండా ఎగురవేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్మికులు లేనిదే ప్రపంచంలో ఏ వ్యవస్థ నడవదని అన్నారు. ప్రతీ సంస్థ పురోగతికి కార్మికుడికి కృషి ఎంతగానో ఉంటుందని, సీఎం కేసీఆర్ కార్మికుల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. కార్మిక, కర్షక శ్రేయస్సు బీఆర్ఎస్ పార్టీ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోద్ యాదవ్, ఎంపీపీ బదావత్ శాంతి, ఎంఏ రజాక్, కాసుల వెంకట్, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, ఉర్దూఘర్ చైర్మన్ అన్వర్‌పాషా, రావి మమత, బాబురావు, జక్కుల సుందర్, తాటి పద్మ, భూక్యా పద్మ, కొట్టి వెంకటేశ్వర్లు, ఎండీ రజాక్, సోమిరెడ్డి, గౌస్, రావి రాంబాబు, మసూద్, యూసుఫ్, సుందర్‌రాజ్, మేకల నాగబాబు, శేషాద్రి వినోద్, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## పేదల పక్షాన ప్రశ్నించే గొంతుక ఎర్రజెండా

**- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**

*కొత్తగూడెం, మే 1 - ప్రభాతవార్త:*



పేదల పక్షాన నిలబడి వారి హక్కుల సాధనకై పాలకులను నిలదీసే బలమైన గొంతుక ఎర్రజెండా అని, ఎర్రజెండా ఎంత బలపడితే పేదలకు, శ్రామిక వర్గానికి సరైన న్యాయం జరుగుతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం 137వ మేడేను కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆటో కార్మికులు, భవన నిర్మాణ, హమాలీ కార్మికులు అడ్డాలు, పంచాయతీ కార్యాలయాలు, మున్సిపల్, ఆర్టీసీ, కార్మిక వాడలు, బస్తీలు, కార్మిక క్షేత్రాలు, పార్టీ కార్యాలయాలు తదితర 217 కేంద్రాల్లో అరుణపతాకాన్ని ఎగురవేసి చికాగో అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బందెల నర్సయ్య, వై.శ్రీనివాసరెడినడ, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, గెద్దాడు నగేష్, రత్నకుమారి, పోలమూరి శ్రీనివాస్, పొరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాచర్ల శ్రీనివాస్, పిడుగు శ్రీనివాస్‌రెడ్డి, నేరెళ్ల సమైక్య, అబ్బులు, పాషా, నూనావత్ గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ ఆధ్వర్యంలో కార్మికులకు సన్మానం

*కొత్తగూడెం టౌన్, మే 1 - ప్రభాతవార్త:*

బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. భవన నిర్మాణ కార్మికులను బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఘనంగా సన్మానించారు. అంబేద్కర్ కల్పించిన ఫలితంగా 14 గంటల పని సమయాన్ని 8 గంటలకు తగ్గించారని, స్త్రీ పురుషులకు సమాన వేతనం హక్కును, శ్రామికులకు సెలవులు మంజూరు కోసం, కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ లాంటి సంక్షేమ హక్కుల్ని కల్పించారన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో మాయావతి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఒక్క సంతకంతో లక్షలాది మంది సఫాయి కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులుగా క్రమబద్ధీకరించారని గుర్తు చేశారు. బహుజనులకు న్యాయం జరగాలంటే అది బీఎస్పీతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, మాదాసు ఓంకార్, పులి శ్రీనివాస్, మనోజ్ పాసీలను సన్మానించారు. సాయి, నిరంజన్ కుమార్, పాయం శారద, బండా సంజీవ్, తునికిపాటి, బ్రహ్మోచారీలు పాల్గొన్నారు.



## దుమ్ముగూడెం ఎంపీడీవోగా ముత్యాలరావు బాధ్యతలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం ఎంపీడీవో జీ.ముత్యాలరావు సోమవారం బాధ్యతలను చేపట్టారు. ఎంపీడీవోగా పనిచేసిన ఎం.చంద్రమౌళికి మణుగూరు బదిలీ కావడంతో దుమ్ముగూడెం ఎంపీవోగా పనిచేస్తున్న ముత్యాలరావుకు జిల్లా కలెక్టర్ ఎంపీడీవో పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించారు. దీంతో సోమవారం ఆయన ఎంపీడీవో బాధ్యతలను చేపట్టారు. ఎంపీడీవోగా బాధ్యతలు తీసుకున్న ముత్యాలరావును తోటి ఉద్యోగులు, వివిధ పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు.

## భవన నిర్మాణ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



ప్రపంచ కార్మికుల మేడే సందర్భంగా మొరంపల్లి బంజర భవన నిర్మాణ యూనియన్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ అనుబంధ సంస్థ ఆధ్వర్యంలో మేడే సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు అలవాల సీతారాంరెడ్డి, గౌరవ సలహాదారులు యన్నం వెంకటేశ్వరనాయుడు, యూనియన్ అధ్యక్షులు బత్తుల వెంకటరావు, ప్రధానకార్యదర్శి పొక్కుల రవి, ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, కార్యదర్శి ప్రసాద్, ట్రెజరర్ పొందు దినేష్, వీరారెడ్డి, కనకయ్య, మంగయ్య, శ్రీను, వెంకటేశ్వర్లు, చిన్న వెంకటరామిరెడ్డి, కార్మిక సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కార్మిక రత్న అవార్డు అందుకున్న కనకమేడల హరిప్రసాద్

సారపాక, ప్రభాతవార్త :

మేడే సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న ఎన్టీఆర్ కార్మిక రత్నకు ఐటీసీ పీఎస్‌పీడీ యూనిట్ భద్రాచలం గుర్తింపు సంఘం అధ్యక్షుడు కనకమేడల హరిప్రసాద్ ఎన్నికయ్యారు. సోమవారం హైద్రాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ నందు జరిగిన మేడే కార్యక్రమం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ .. టీఎన్‌టీయూసీ సంస్థను సమర్థవంతంగా ముందుకు నడుపుతూ కార్మికులందరికి ఆమోదయోగ్యమైన ఒప్పందం అందించడంలో కనకమేడల హరిప్రసాద్ కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ అగ్ర నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర టీఎన్‌టీయూసీ అధ్యక్షులు ఎం.కే.బోస్, ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, వీరమాచినేని రత్నాకర్, ఐటీసీ పీఎస్‌పీడీ భద్రాచలం యూనిట్ అధిక సంఖ్యలో టీఎన్‌టీయూసీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## భద్రమ్మ భౌతికకాయాన్ని నివాళులు అర్పించిన జడ్పీటీసీ శ్రీలత

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండలంలోని సారపాక పంచాయతీ గాంధీనగర్‌లో గల బానోత్ శ్రీను (ఎర్ర శ్రీను) మాతృమూర్తి బానోత్ భద్రమ్మ మృతిచెందిన విషయం తెలుసుకున్న స్థానిక జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత సోమవారం భద్రమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. శ్రీను కుటుంబసభ్యులను ఓదార్చారు. జడ్పీటీసీతో పాటు పీఏసీఎస్ ఛైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, సారపాక టౌన్ ప్రెసిడెంట్ కొనకంచి శ్రీను, ప్రధాన కార్యదర్శి తిరుపతి ఏసోబు, మండల మైనార్టీ ప్రధాన కార్యదర్శి గుల్ మహ్మద్, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బెజ్జంకి కనకాచారి, చుక్కపల్లి బాలాజీ, తుపాకుల రవి, భూక్యా కృష్ణ, మాజీ ఎంపీటీసీ భిక్షపతి, తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు సీమంతం

గూడూరు, మే 1, ప్రభాతవార్త

పట్టణంలోని ఎస్సీ కాలనీలో నిర్వహిస్తున్న వడమర గూడూరు అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం గర్భిణీలకు సీమంతం వేడుక నిర్వహించారు. ఈమేరకు ఆ కేంద్రం పరిధిలో లబ్దిదారులుగా నమోదై ఉన్న గర్భిణీలను కేంద్రానికి ఆహ్వానించి వారికి సీమంతం చేసారు. ఈ కార్యక్రమానికి హాజరైన సిడిపిఓ నిలోఫర్‌అజ్మీ సాంప్రదాయ ప్రకారం గర్భిణీలకు ఒడి నింపి, మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు పోషకాహార లోపాన్ని దరి చేరనీయకుండా చూసుకోవాలని, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సుఖ ప్రసవం జరగడానికి, ప్రసవం తర్వాత తల్లి బిడ్డ క్షేమంగా ఉండడానికి ఇప్పటి నుండే అవసరమైన అన్ని ఆరోగ్య సూత్రాలు పాటించాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ కళావతి, అంగన్వాడీ టీచర్లు రామక్క, మంగ పాల్గొన్నారు.

## కెజిబివి ఇంచార్జి ఎస్ఓగా మమత

గూడూరు, మే 1, ప్రభాతవార్త

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కస్తూర్బా బాలికల గురుకుల విద్యాలయ ప్రత్యేకాధికారిగా మండలంలోని కొల్లాపురం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు ఎం.మమతకు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా విద్యాధికారి రామారావు ఉత్తర్వులు జారీ చేసారు. ఈమేరకు సోమవారం ఎమ్మార్సీ కార్యాలయంలో ఎమ్మీఓ శ్రీదేవి సదరు ఉత్తర్వులను మమతకు అందజేసారు. గత నెల 24న పాఠశాలల చివరి పనిదినంనాడు కస్తూర్బా గురుకులం నుండి నిత్యావసర సరుకులు అక్రమంగా తీసుకువెళ్లిన సంఘటన నేపథ్యంలో అప్పుడు బాధ్యతలు నిర్వహిస్తున్న ఎస్ఓను, అకౌంటెంట్‌ను డిఇఓ ఆ విధుల నుండి తొలిగించిన విశయం తెలిసిందే. అయితే వెంటనే ఎస్ఓగా గూడూరు బాలికల ఉన్నతపాఠశాల హెచ్ఎం స్వరూపకు బాధ్యతలు అప్పగిస్తూ డిఇఓ ఉత్తర్వులు జారీ చేసినప్పటికి తన వ్యక్తిగత కారణాల దృష్ట్యా ఇంచార్జిగా విధులు చేపట్టలేనని ఆమె విజ్ఞప్తి చేయడంతో తదుపరి చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ఎస్ఓగా మమతకు బాధ్యతలు అప్పగిస్తూ డిఇఓ ఉత్తర్వులు జారీ చేసారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం కాంతారావుతో పాటు గర్ల్స్ హెచ్ఎం స్వరూప పాల్గొన్నారు.

## ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలో అయ్యేలా చేయాలి

దుగ్గొండి, మే 1, ప్రభాతవార్త

ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలో అయ్యేలా చేయాలని మాత శిశు సంక్షేమ జిల్లా అధికారి డాక్టర్ పద్మశ్రీ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిని సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలను ప్రతి సోమవారం ఆసుపత్రిలో పరీక్షలు చేయాలన్నారు. రక్తహీనత తక్కువ ఉన్న, బీపీ ఎక్కువగా ఉన్నవారిని గుర్తించి సరైనా చికిత్స చేయాలని సూచించారు. వంద శాతం ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలన్నారు. గర్భిణీ స్త్రీలను నమోదు చేయాలన్నారు. అనంతరం న్యూట్రీషియన్ గదిని పరిశీలించారు. వ్యాక్సిన్ గదిని పరిశీలించారు. సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ రాజ్‌కుమార్, హెచ్ఇవో సాంబయ్య, పాల్గొన్నారు.

## అలరించిన బీరన్న బోనాలు

గూడూరు, మే 1, ప్రభాతవార్త



మండలంలోని గాజులగట్టు గ్రామంలో అక్కడి యాదువుల (కురుమ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీరన్న ఉత్సవాలు గ్రామస్తులను అలరిస్తున్నాయి. గత నెల 26 నుండి గ్రామంలో ఈ ఉత్సవాలు ప్రారంభం కాగా సోమవారం బీరన్నస్వామి, కామరావతి కళ్యాణోత్సవ వేడుకను కన్నుల పండుగగా నిర్వహించారు. బీరన్న కళాకారుల విన్యాసాలు, డోలు నృత్యాల మధ్య కొనసాగుతున్న ఈ వేడుకలు గ్రామస్తులకు కనువిందు చేస్తున్నాయి. ఊరంతా మైకులు పెట్టి ఒగ్గుకథలు, బీరన్న భక్తి పాటలు వినిపిస్తుండడంతో వారం రోజులుగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని ఉంది. యాదవుల పండుగ ఊరంతా పండుగ అన్న చందంగా వేడుక సందడి చేస్తోంది. సోమవారం కళ్యాణోత్సవంలో భాగంగా పూజారు బీరన్న గుడి వద్ద పట్నం వేసి ఒగ్గు కథలు వినిపించారు. బీరన్న కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో యాదవ కుటుంబాలు చేపట్టిన బోనాల ఊరేగింపు గ్రామస్తులను ఎంతగానో ఆకటుకుంది. భక్తి ప్రపత్తుల మధ్య ఇళ్లల్లో తయారు చేసిన నైవేద్యాన్ని బోనపు కుండల్లో బీరన్న గుడి వద్దకు తీసుకువెళ్లి సమర్పించారు. కాగా ఈనెల 7 వరకు బీరన్న ఉత్సవాలు కొనసాగుతాయని యాదవ (కురుమ) పెద్దలు తెలిపారు. తహసిల్దార్ అశోక్‌కుమార్ సోమవారం జరిగిన ఉత్సవంలో పాల్గొన్నారు.

## దేశానికే తెలంగాణ ఆదర్శం: ఎమ్మెల్యే పెద్ది

నల్లబెల్లి, మే 1, ప్రభాతవార్త



దేశానికే తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెంది ఆదర్శంగా నిలిచిందని ఈ ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ముచ్చింపుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన 20 కుటుంబాలు బిఆర్ఎస్ మండల కన్వీనర్ ఊడ్గుల ప్రవీణ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో సోమవారం చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి చేసిన ప్రజలు ముఖ్యమంత్రి కేసిఆర్‌ను బలపరుస్తూ బిఆర్ఎస్ వైపు చూస్తున్నారని దీనికి నిదర్శనం పార్టీలో అనేకంగా చేయడమే అన్నారు. రాబోయే రోజుల్లో మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పసుల సాంబయ్య, రజినీకాంత్, ధర్మేందర్, రాజయ్య, కుమారస్వామి, ప్రవీణ్, వీరయ్య తదితరులు చేరగా ఇందులో క్లస్టర్ ఇంచార్జి గండె శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ బొట్ల సువర్ణ ఎల్లస్వామి, నాయకులు, సురేష్, సాంబయ్య, మోహన్, రాజేందర్, చిరంజీవి, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భవనాన్ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

దుగ్గొండి, మే 1, ప్రభాతవార్త

రైతుల కోసం నిర్మాణం చేపట్టిన రైతు భవనాన్ని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని రైతు సంఘం జిల్లా నాయకులు రేమిడాల దామోదర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావిలో సోమవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్‌లోని అబ్బనికుంట ప్రాంతంలో తెలంగాణ రైతు సంఘం ఉమ్మడిగా భవన నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. భవనాన్ని, ఖాళీ స్థలాన్ని చందర్‌రావు అక్రమంగా స్వాధీనం చేసుకున్నారన్నారు. ఈ భవనాన్ని వెంటనే ఖాళీ చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో లడె మోహన్‌రావు, జంగ జనార్దన్‌రెడ్డి, నల్ల విజేందర్, గుండెకారి రాజేశ్వరరావు, ఎర్రబండి నర్సింగరావు, ఇజ్జగిరి రాజన్న, గోపగాని సమ్మయ్య, నల్ల శ్యామ్‌సుందర్‌రెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రియదర్శిని కళాశాల వార్షికోత్సవం

- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- ముఖ్య అతిథిగా హాజరైన ఓఎస్డీ సాయిమనోహార్



*కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 1 - ప్రభాతవార్త:*

స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని ప్రియదర్శిని డిగ్రీ, పీజీ కళాశాల వార్షికోత్సవం సోమవారం కొత్తగూడెం క్లబ్‌లో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా ఓఎస్డీ టి.సాయి మనోహర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు అవినీతి రహిత సమాజానికి కృషి చేయాలని, మీ ఆలోచనలే దేశం రూపురేఖలు మారుస్తాయన్నారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కళాశాల తరపున ఓఎస్డీని సన్మానించిజ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కాటేపల్లి నవీన్‌బాబు, డైరెక్టర్ రామనేని చలపతిరావు, ప్రిన్సిపాలన నయీంపాషా, మండవ సుబ్బారావు, వైస్ ప్రిన్సిపాల్ రాయల వివేక్, పీడీ కాశిమళ్ల రమేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు

*సుజాతనగర్, మే 1 - ప్రభాతవార్త:*



ప్రపంచ కార్మిక దినోత్సవం 137వ మేడే వేడుకలను సుజాతనగర్ మండల కేంద్రంలో సీపీఐ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఉన్న ఆ పార్టీ కార్యాలయం రజబ్ ఆలీ భవనంలో మండల కార్యదర్శి భూక్యా దస్రు అరుణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం మండలంలో పార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 30 జెండాలను మండల సమితి ఆధ్వర్యంలో ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, వేల్పుల భాస్కర్, పొదిల శ్రీనివాసరావు, సీతంపేట ఎంపీటీసీ భూక్యా పద్మావతి, ఏఐటీయూసీ నుంచి వీర్ల మల్లేష్, తాళ్లూరి ధర్మారావు, విద్యాకమిటీ చైర్మన్ కొమారి కృష్ణ, మాజీ ఎంపీటీసీలు ముక్కెర మురళి, భూక్యా తేజ, బండి రమేష్, వీర్ల దుర్గాప్రసాద్, దొడ్డ వెంకన్న, సీలపోగు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

- ప్రారంభోత్సవంలో డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి

*పాల్వంచ, మే 1 - ప్రభాతవార్త:*

ఐటీడీఏ భద్రాచలం వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న గిరిజన బాల బాలికలకు వేసవి శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి అన్నారు. ఐటీడీఏ పీవో పోట్రు గౌతమ్ ఆదేశాల మేరకు కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని డీడీ ప్రారంభించారు. విద్యార్థులు చదువుతో పాటు గిరిజన సంక్షేమశాక కల్పిస్తున్న చక్కటి వేసవి శిక్షణా శిబిరాల్లో కొత్త కొత్త క్రీడా మెళకువలు నేర్చుకొని రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలో రాణించి గిరిజన సంక్షేమశాఖకు, ఐటీడీఏకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ నెల 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నెల రోజులపాటు ఈ శిఇరం ఉంటుందని అన్నారు. ఈ శిక్షణలో 120 మంది బాలురు, 120 మందికలు, 22 మంది వివిధ శిక్షకులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ స్పోర్ట్స్ ఆఫీసర్ వీరు నాయక్, ఏటీడీవో దమ్మపేట చంద్రమోహన్, క్యాంప్ ఇంచార్జి వెంకటేశ్వర్లు, ఏసీఎంవో రమణయ్య, ఏటీడీవో భద్రాచలం పూనెం నరసింహారావు పాల్గొన్నారు.




## సర్వేంద్రియానాం నయనం ప్రధానం

*చుంచుపల్లి, మే 1 - ప్రభాతవార్త:*



మండలంలోని త్రీ ఇంక్లైన్ పంచాయతీ కార్యాలయంలో కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ ఆంగోత్ మోతి ప్రారంభించారు. సర్వేంద్రియానాం నయనం ప్రధానం అని అన్నారు. అన్ని ఇంద్రియాల్లో కళ్లు అతి ముఖ్యమైనవని అన్నారు. కళ్లు లేకపోతే ఈ లోకం మొత్తం చీకటిమయమైపోతుందని, చీకటిలో కూడా వెలుగు నింపాలని కేసీఆర్ పెట్టిన ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. పంచాయతీ ప్రజలు అందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుల్ల ఈశ్వరరావు, వార్డు మెంబర్లు భూక్యా హీరాలాల్, గుత్తుల సరోజిని, లక్ష్మీ, నవజ్యోతి, చిలువేరు శంకర్‌రావు, ఏఎన్ఎం సాలి, ఆశా వర్కర్లు మల్లిక, కవిత పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ జన్మదిన వేడుకలు



*ఇల్లెందు రూరల్, మే 1 - ప్రభాతవార్త:*

ఇల్లెందు నియోజకవర్గ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని చల్లసముద్రం పంచాయతీలో అభిమానులు, బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు కో ఆర్డినేటర్ పెరుమాళ్ల కృష్ణయ్య మాట్లాడుతూ... ఎమ్మెల్యే ఎల్లపునపడు ప్రజల సమస్యలను వెంటనే పరిష్కారం చేసే దిశగా కృషి చేస్తున్నారని, ప్రజలు ఎంతో ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారరన్నారు. ప్రతీ కార్యకర్త ఏ సమస్యతో ఎమ్మెల్యే ముందుకు వెళ్లినా వారి సమస్యలను వెంటనే పరిష్కరిస్తూ అండగా ఉన్నటువంటి ఎమ్మెల్యే ఎల్లప్పుడు ఇదే విధంగా ఉండాలని కోరుకుంటూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముసుగుల మల్లేష్, పచ్చిపాల రాంమూర్తి, బండారు శ్రీనివాస్, సర్పంచ్‌ల అధ్యక్షుడు కృష్ణ పాల్గొన్నారు.




## కలెక్టరేట్‌లో ప్రజావాణి

*కొత్తగూడెం, మే 1 - ప్రభాతవార్త:*



జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి నిర్వహించారు. అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు పాల్గొని ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. గ్రీవెన్స్‌లో వచ్చే ధరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని చెప్పారు. సమస్య పరిష్కారం కోరుతూ వచ్చిన ధరఖాస్తులను అధికారులకు ఎండార్స్ చేశారు. ధరఖాస్తు ఇచ్చిన ప్రజలు సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన తగిన చరనయలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బూర్గంపాడు మండల కేంద్రానికి చెందిన దుద్దుకూరి ప్రసాద్, దుద్దుకూరి శ్రీనివాసరావు, మణుగూరు మండలం కొత్త కొండాపురం గ్రామానికి చెందిన కారం సాయికిరణ్, దుమ్ముగూడెం మండలం దుబ్బనూతల గ్రామానికి చెందిన సోందె తులసమ్మ, పాల్వంచ మండలం పాండురంగాపురం గ్రామానికి చెందిన వి.స్వాతి, టేకులపల్లి మండలం జేత్యాతండాకు చెందిన అశోక్‌కుమార్, కొత్తగూడెం మున్సిపాలిటీ సఫాయిబస్తీకి చెందిన మాతంగి పద్మావతిలు తమ ధరఖాస్తులను అందించారు.

## బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో మంగమ్మ

*చుంచుపల్లి, మే 1 - ప్రభాతవార్త:*



చుంచుపల్లి ఎంపీడీవోగా మంగమ్మ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన ఎంపీడీవోల బదిలీల్లో భాగంగా చుంచుపల్లి ఎంపీడీవో సకినాల రమేష్ లక్ష్మీదేవిపల్లి మండలానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఆళ్లపల్లి ఎంపీడీవోగా ఉన్న మంగమ్మను బదిలీ చేశారు. దీంతో ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఎంపీపీ బదావత్ శాంతి, ఎంపీవో గుంటి సత్యనారాయణ, సీనియర్ సహాయకులు ఎండీ జానీపాషా, జూనియర్ సహాకులు రఫీ, పావని, ఐ.కృష్ణవేణి, జి.కృష్ణవేణి, అంబికా దేవి, షాజహాన్ బేగం, ఏపీవో రఘుపతి, ఈజీఎస్ ఈసీ నాగరాజు, వెంకటేశ్వర్లు, జయ, ఆనంద్‌కుమార్, శ్రీకాంత్‌లు ఎంపీడీవోకు స్వాగతం పలికారు.

## టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు

*కొత్తగూడెం టౌన్, మే 1 - ప్రభాతవార్త:*

టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో రామవరంలోని కార్యాలయంలో, పీవీకే మైన్, ఓసీపీ, డిపార్ట్‌మెంట్‌లలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కారఇ్మకుల హక్కుల సేఆధన కోసం సాగిన మహోజ్వలిత చికాగో పోరాట స్ఫూర్తితో నేడు ఉద్యమించాల్సి ఉందని అన్నారు. శ్రమశక్తి లేనిదే దేశం అభివృద్ధి చెందదని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ బదావత్ శాంతి, వనమా రాఘవేందర్‌రావు, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, కాసుల వెంకట్, ఏంఎ రజాక్, అన్వర్, రాంబాబు, దామోదర్‌రావు, గుండా రాయలింగు, మోహన్‌రెడ్డి, జల్లి కిరణ్, ఎస్‌కే గౌస్, మహ్మద్ సత్తార్‌పాషా, శనిగరపు కుమార్, బాలేరు, వల్లాల శంకర్, భీముడు, గడప రాజయ్య, రవీందర్, రాంసింగ్, హానోక్ రాజ్, సకినాల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# షాపింగ్‌మాల్, రెస్టారెంట్‌లలో కమిషనర్, శిక్షణ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త : కమిషనర్, శిక్షణ కలెక్టర్ రాధిక గుప్తా టౌన్ ప్లానింగ్ సిబ్బంది అండ్ ఫైర్ ఆఫీసర్ రెస్ట్ ఇన్ రెస్టారెంట్ ఉతింగా రెస్టారెంట్ రిలయన్స్ డిజిటల్ సౌత్ ఇండియా షాపింగ్‌యాల్, షాపింగ్ మాల్స్, ఫైర్ సేఫ్టీ మెనర్మెంట్ యూస్ చేస్తున్నారా లేదా అని తనిఖీ చేశారు. అదేవిధంగా షాపింగ్ హాల్‌కి పర్మిషన్ ఉందా లేదా సేఫ్టీ మిషన్ సరిగ్గా పనిచేస్తున్నాయా లేదా అనేది తనిఖీ చేశారు. ఒకవేళ పనిచేయకపోతే వాటి స్థానంలో కొత్తవి పెట్టాల్సిందిగా ఆదేశించారు. అందరూ తప్పనిసరిగా ఫైర్ సేఫ్టీ మెజర్మెంట్ పాటించాల్సిందిగా ఫంక్షన్ హాల్స్, షాపింగ్ మాల్స్ వాళ్లను ఆదేశించారు. లేనిచో తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు ఏసీపీ సాయిరాం, ఇటుకల భాస్కర్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, ఫైర్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.




## పారిశుద్ధ్య కార్మికులకై హెల్త్ క్యాంపు ప్రారంభం

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :



ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 37వ డివిజన్ పాత మున్సిపల్ కార్యాలయం నందు కార్మిక దినోత్సవం సందర్భంగా ఖమ్మం నగరపాలక సంస్థ పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ క్యాంపును ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ, మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. మున్సిపల్ కార్మికుల కొరకు ప్రత్యేకంగా కార్మికుల దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమన్నారు. పారిశుద్ధ్య కార్మికులు మురికి కాలువలు రోడ్లపై పనిచేస్తూ ఉంటారని, వారి ఆరోగ్యం మెరుగ్గా ఉండడం కోసం ప్రతి మూడు, ఆరు నెలలకు ఒకసారి ఉచిత హెల్త్ క్యాంపును ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ రాధికగుప్తా, ఉపమేయర్ ఫాతిమా జోహారా ముక్తర్, డీఎం అండ్ హెచ్‌వో డా.మాలతి, డా.జీ.శ్రీదేవి, డా.ఎన్.చందన, డా.రేవతి, ఎస్పై మల్లయ్య, జవాన్‌ఫణి, ఉన్నారు.

## ఎస్‌బిఐటిలో స్టాక్ మార్కెట్‌పై అవగాహన సదస్సు

ఖమ్మం విద్యా విభాగం, మే 1, ప్రభాతవార్త: ఖమ్మం ఎస్‌బిఐటి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఎం.బి.ఎ.విద్యార్థులకు స్టాక్ మార్కెట్ పై అగాహన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కంపెనీ సెక్రటరీ బచ్చుకూర సురేష్, కళాశాల చైర్మన్ గుండాల కృష్ణలు హాజరైనారు. ఈ సందర్భంగా సురేష్ విద్యార్థులకు స్టాక్ మార్కెట్ పనితీరు, దానిలో పెట్టుబడులు పెట్టి లాభాలు ఆర్జించే విధానం , స్టాక్ మార్కెట్‌లోకి లిస్టింగ్ అవ్వడానికి కంపెనీలు పాటించాల్సిన విధి విధానాలు, ప్రస్తుత స్టాక్ మార్కెట్ పనితీరు భవిష్యత్ పరిణామాలు, అనే అంశాలపై అవగాహన కల్పించారు అనంతరం గుండాల కృష్ణ మాట్లాడుతూ స్టాక్ మార్కెట్ పై ఫైనాన్స్ రంగంలో మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. పెట్టుబడి మెలుకువలు తెలుసుకొని వ్యక్తిగత ఆర్థిక వ్యవస్థను మెరుగుపరుచుకోవచ్చన్నారు. తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను పెంపొందించవచ్చన్నారు. విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు భవిష్యత్‌లో ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించడానికి యాజమాన్యం సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి ధాత్రి, ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ గంధం శ్రీనివాస్‌రావు, అకడామిక్ డైరెక్టర్లు డా.ఎవివి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా. సుభాష్‌చందర్, డా. రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు

భద్రాచలం ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలో సోమవారం కార్మికుల పండుగల అయిన అంతర్జాతీయ 137వ కార్మిక దినోత్సవ దినోత్సవాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ పార్టీల ఆధ్వర్యంలో, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో, ఆటో యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో జెండాలను ఆవిష్కరించారు.

-సీపీఐ -ఏఐటీయూసీ ఆధ్వర్యంలో

ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలను సీపీఐ - ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వివిధ కాలనీలలో పాటు కార్మిక క్షేత్రాల్లో ఎర్రజెండాలు ఎగువేశారు. పట్టణంలో 40 సెంటర్లలో అరుణ పతాకాలను నాయకులు ఎగురవేశారు. తొలుత నియోజకవర్గ సీపీఐ కార్యాలయం వద్ద సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్ అరుణ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ .. చికాగో అమరుల స్పూర్తితో కార్మికుల హక్కుల కొరకు కష్టజీవుల హక్కుల కొరకు భవిష్యత్తు పోరాటాలకు నాంది పలకాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి సునీల్‌కుమార్, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి సాయికుమార్, ఏఐటీయూసీ నాయకులు మారెడ్డి శివాజీ, లంకపల్లి విశ్వనాథ్, ఆటో యూనియన్ నాయకులు జక్కం గోపి, బోను లక్ష్మణ్, కారు డ్రైవర్ యూనియన్ నాయకులు వాసు, ప్రసాద్ హస్పిటల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రమణమ్మ, వరలక్ష్మి, ఇండస్ట్రీయల్ ఏరియా కార్మిక నాయకులు వాతాడి దుర్గారావు, కారే అర్జున్, సీపీఐ నాయకులు మీసాల భాస్కరరావు, భక్తుల నర్సింహులు, కల్లూరి శ్రీరాములు, రాజుదేవర నాగరాజు, ఎస్కె అబ్దుల్‌ఖాద్, సోముల సుశీల, శివరాంకి, వంకపాటి తిరుపతి, శివహరీష్, ప్రదీప్, మారెడ్డి గణేష్, అందుర్తి వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

-సీపీఎం ఆధ్వర్యంలో

మేడే ఉత్సవాలు సీపీఎం ఆధ్వర్యంలో ఉత్సాహంగా జరిగాయి. భద్రాచలం నియోజకవర్గ కార్యాలయం వద్ద సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నియోజకవర్గ కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. అంబేద్కర్ సెంటర్‌లోని అమరవీరుల స్థూపాల వద్ద సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ.జే వెంకటేశ్వర్లు పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. బిజేపీ చెబుతున్న ఆర్థిక స్వాలంభన కార్పొరేట్ శక్తులకు మాత్రమే పరిమితమైందని, బిజేపీ విధానాలతో కార్మిక హక్కులపై దాడి పెరిగిందని, బీజేపీ సాగిస్తున్న మతతత్వ, ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, కర్షకులు, పేదలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా భద్రాచలం పట్టణంలో 20 వార్డులలోని 32 కేంద్రాలలో సీపీఎం పార్టీ తోరణాలు అలంకరించి పార్టీ జెండాలు ఆవిష్కరించడం జరిగిందని సీపీఎం పట్టణ కార్యదర్శి గద్దం స్వామి పేర్కొన్నారు. ఈ మేడే ఉత్సవాలలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బీ.నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎం.రేణుక, సున్నం గంగ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్‌బాబు, బీ.వెంకటరెడ్డి, వై.వెంకటరామారావు, పీ.సంతోష్‌కుమార్, ఎన్.లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు డీ.సీతాలక్ష్మి, యు.జ్యోతి, బీ.కుసుమ, జీవనజ్యోతి, లక్ష్మణ్, నాగరాజు, చేగుంది శ్రీనివాస్, ఎస్.డీ.ఫిరోజ్, కుంజా శ్రీనివాస్, సీ.హెచ్.మాధవరావు, డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సతీష్, సంద్ర భూపేంద్ర, పాల్గొన్నారు.

## చికాగో కార్మికుల పోరాట స్ఫూర్తితో హక్కుల కోసం పోరాడండి

-సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంధ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగరావు

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :




కార్మిక వర్గం హక్కుల దినమైన 138వ మేడే సందర్భంగా కార్మిక వర్గం కేంద్ర, రాష్ట్ర పాలకులు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు సాగించాలని చికాగో కార్మికుల పోరాట స్ఫూర్తితో కార్మిక హక్కులను రక్షించుకోవాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంధ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పిలుపునిచ్చారు. భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్ టీయూ ఆధ్వర్యంలో బైపాస్ రోడ్డులో జెండాను ఎగురవేశారు. అనంతరం భారీ ర్యాలీ పీజీ కాలేజ్ మీదుగా న్యూ విజన్ కాలేజీ వరకు నిర్వహించారు. మేడే అమరవీరుల త్యాగాలతో నిర్మితమైన హక్కులను కాపాడుట కోసం కార్మిక వర్గ రాజీలేని పోరాటాలు చేయాలని వారు అన్నారు. దీనికంటే ముందు పారిశ్రామిక ప్రాంతంలో జెండాలు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నగర కార్యదర్శి కొయ్యల శ్రీనివాస్, నగర నాయకులు బీ.రమేష్, ములకలపల్లి లక్ష్మీనారాయణ, జీ.రాంబాబు, తిరుపతయ్య, శ్రీనివాస్, స్వామి, దాసు, రవి, కృష్ణ, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌టీయూ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :



ఖమ్మం నగరంలోని గట్టయ్య సెంటర్ మున్సిపల్ కార్పొరేషన్ నందు మేడే సందర్భంగా (బీఆర్‌టీయూ) భారత రాష్ట్ర తెలంగాణ యూనియన్ ఖమ్మం పట్టణ కార్యదర్శి బుర్రి వినయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ఖమ్మం నగర మేయర్ పునుకల్లు నీరజ, ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, సీటీ లైబ్రరీ చైర్మన్ అహ్మద్, ఆజీద్ పాల్గొని బీఆర్‌టీయూ జెండా ఆవిష్కరించారు.

## 21వ డివిజన్‌లో ఘనంగా మేడే వేడుకలు

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :



ఖమ్మంలోని 21వ డివిజన్ చెరువు బజార్ నందు మేడేను సీపీఐ డివిజన్ కార్యదర్శి సోమోజుల ఈశ్వరాచారి అధ్యక్షతన కార్మికులు, కర్షకులంతా కలిసి ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన సీపీఐ సీనియర్ నాయకురాలు సోమోజుల సరోజిని ఎర్రజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈశ్వరాచారి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్కె సైదాబేగం, సల్లా భారతమ్మ, ఎస్కె పాషా, రంగు నారాయణ, ఎస్కె అబ్దుల్‌బీ, టీ.సాంబ, మోహన్, సెంట్రింగ్ కార్మికులు, మార్బుల్ వర్కర్స్, తదితరులు పాల్గొన్నారు.




## అకాల వర్షాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

**-మణుగూరు పిఏసిఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు**

*మణుగూరు రూరల్,మే 01 ప్రభాతవార్త:*



అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులందరూ అప్రమత్తంగా ఉండాలని మణుగూరు పిఏసిఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు కోరారు. సోమవారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని కుంకుడు చెట్లగుంపు ప్రాంతానికి చెందిన రైతు కంద్రపు నరసింహారావు పొలాన్ని, ఆరబెట్టిన ధాన్యాన్ని,నూర్పిడి చేయని వరి పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అకాల వర్షాలకు ఆరబెట్టిన ధాన్యం తడవకుండా రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని,ధాన్యంపై పటాలు కప్పాలన్నారు. అదేవిధంగా వరి కోసే రైతులు ఉన్నట్లయితే అకాల వర్షాల అనంతరం వరి కోతలకు పూనుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి అధ్యక్షులు రామసాని వెంకటరెడ్డి,సీఈవో జ్ఞానదాస్ పాల్గొన్నారు.

## ఐక్యంగా హక్కులు సాధించుకోవాలి

**-మణుగూరు జడ్పీటీసీ పాశం నర్సింహారావు**

*మణుగూరు, ప్రభాతవార్త,మే01:*



అన్ని వర్గాల కార్మికులు ఐక్యంగా తమ హక్కులు సాధించుకోవాలని మణుగూరు జడ్పీటీసీ పాశం నర్సింహారావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు కోల్‌భవన్ వద్ద మేడే జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, అడపా అప్పారావు, కత్తిరాము, బొలిశెట్టి నవీన్, కృష్ణ, రమణ, సృజన్, బాజీ, చంద్రకళ, ముస్తఫా, మోహన్, వలి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం

*మణుగూరు, ప్రభాతవార్త,మే01:*

మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న ఏటీవోలను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రెగ్యులరైజ్ చేస్తూ జీవో జారీ చేసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం స్థానిక ఐటీఐ ఎదుట ఏటీవోలు కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణకు కృషి చేసిన ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే , బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీ కృష్ణారావు, ఎం. శ్రీనివాసరావు, అంకం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలి

**-మణుగూరు మేడే వేడుకల్లో**

**సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**

**బొల్లోజు అయోధ్యాచారి**



*మణుగూరు, ప్రభాతవార్త,మే01:*

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ కార్మికులు హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి అన్నారు. ఆయన సోమవారం మణుగూరు మండలంలో సీపీఐ, ఏఐటీయూసీల



ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా నేడు కార్మికులకు పండుగ రోజు అని, మేడే కార్మిక దినంగా గుర్తించబడిందన్నారు. కేంద్ర ప్రభుత్వం 44 చట్టాలను నాలుగు చట్టాలుగా మార్చే ఆలోచన వెనక్కి తీసుకోవాలన్నారు. ఇందుకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా పోరాటాలు చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.తొలుత ఆయన మండలంలో 48 చోట్ల మేడే జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్నా లక్ష్మీకుమారి, ఆర్.లక్ష్మీనారాయణ, వై.రాంగోపాల్, అక్కి నర్సింహారావు, జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్, రామారావు, సతీష్, కామరాజు, దశరథంతో పాటు ఏఐటీయూసీ, సీపీఐ అనుబంధ సంఘాల నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## స్వామికి ఉత్తమ శ్రమశక్తి అవార్డు

*కొత్తగూడెం మున్సిపాలిటీ, మే 1 - ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా టీబీజీకేఎస్ బ్రాంచ్ సెక్రటరీ వనచర్ల వీవీఎన్ఎస్ స్వామి అలియాస్ కొండ స్వామి ఉత్తమ శ్రమ శక్తి అవార్డు అందుకున్నారు. సింగరేణి ఉద్యోగిగా కార్మికుల కోసం తాను చేస్తున్న తన సేవలను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం తనకు ఈ అవార్డు ఇవ్వడం సంతోషంగా ఉందని అన్నారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుకు, టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావ్, మిర్యాల రాజిరెడ్డి, కెంగెర్ల మల్లయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.




## మండలంలో మేడే వేడుకలు

*పాల్వంచ టౌన్, మే 1 - ప్రభాతవార్త:*



మేడే వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని దంతెలబోర, బంద్రిగొండ, తోగ్గూడెం, ఉల్వనూరు, కారెగట్టు, పాండురంగాపురం గ్రామాల్లో సీపీఎం మండల కార్యదర్శి కొండెబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మేడే వేడుకలు జరిగాయి. జెండా ఆవిష్కరణ చేసి వేడుకలను నిర్వహించారు.

# శ్రావణి మృతదేహంతో భర్త ఇంటిముందు ధర్నా

**- పరారీలో భర్త కుటుంబ సభ్యులు**

**- అంబేద్కర్ కాలనీలో ఆందోళనలు**

**- ఘర్షణలు జరగకుండా**

**మోహరించిన పోలీసులు**

*చంద్రుగొండ, మే 1 - ప్రభాతవార్త:*



చంద్రుగొండ అంబేద్కర్ కాలనీలో ఆదివారం అనుమానాస్పద మృతిగా వివాహిత మహిళ శ్రావణి మృతదేహానికి సోమవారం పోస్టుమార్టం నిర్వహించారు. సోమవారం భర్త ఇంటి ముందు శవంతో ధర్నా చేపట్టారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి అంబేద్కర్ కాలనీలో శ్రావణి కుటుంబ సభ్యులు, బంధువులు కాలనీ వాసులందరూ శ్రావణి హత్య చేసి పారిపోయిన శ్రావణి అత్తింటి కుటుంబ సభ్యులు వచ్చేంతవరకు మృతదేహాన్ని తీసేది లేదని ఆందోళన చేపట్టడంతో ఒక్కసారిగా వందల మంది గుమికూడటంతో శాంతిభద్రతల మధ్య స్థానిక ఎస్సై తమ సిబ్బందితో వెళ్లి ఆందోళన కారులకు నచ్చజెప్పిన వినక పోవడంతో పై అధికారులు సీఐ వసంత్‌కుమార్‌కు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన చేరుకోవడం ఆపై మరికొంత మంది ఎస్సైలు మరికొంత మంది ఎస్సైలు మరికొందరు సీఐలతో చంద్రుగొండ అంబేద్కర్ కాలనీలో పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు. చివరకు డీఎస్పీ రెహమాన్ అంబేద్కర్ కాలనీ చేరుకొని శవంను తొలగించి అంత్యక్రియలు జరపాల్సిందిగా ఆందోళన కారులకు నచ్చజెప్పిన ససేమీరా శ్రావణి అంత్యక్రియలు జరగాలంటే శ్రావణి అత్తింటి వారు వచ్చి తీరాల్సిందే అంటూ పట్టు పట్టడంతో కొంతసేపు ఘర్షణ వాతావరణం నెలకొంది. రాత్రి 8 గంటల వరకు డీఎస్పీ వివిధ రకాలుగా నచ్చజెప్పిన వినకపోవడంతో ఒక పక్క పోలీసులు మరో పక్క ఆటోలో శ్రావణి శవంతో వారి కుటుంబ సభ్యులు చర్చలు జరుపుతున్నారు. శ్రావణి కుటుంబ సభ్యులు మాత్రం కులాచార ప్రకారం ఆ కుటుంబం నుంచి ఒకరొచ్చిన వారిచే శ్రావణి అంత్యక్రియలు జరిపిస్తామని చెప్తున్నారు. ఇలాంటి సమయంలో వారిని తీసుకొస్తే ఘర్షణలు జరిగే అవకాశం ఉంది. కావున ఇటు వారికి నచ్చచెప్పలేక అటు శ్రావణి భర్త కుటుంబ సభ్యులను తీసుకురాలేక పోలీసులు తలలు పట్టుకుంటున్నారు. చూడాలా మరి చివరకు ఆందోళన కారులు శాంతిపజేస్తారా లేక ఆందోళనకారులు చెప్పిన విధంగా శ్రావణి అత్తింటి వారి కుటుంబ సభ్యులు ఎవరునైనా తీసుకొస్తారా వేచి చూడాలని ఏది ఏమైనా సోమవారం రాత్రి 8 గంటల వరకు శ్రావణి శవంతోనే భర్త ఇంటి ముందు ఆందోళన చేపడుతూనే ఉన్నారు.

# ఘనంగా మేడే ఉత్సవాలు






కామేపల్లి, మే 1 ప్రభాతవార్త:

కామేపల్లి మండలంలో సిఐటియు ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని కామేపల్లి, ఊట్కూర్, పింజరమడుగు, లాల్యాతండా, ముచ్చర్ల, జాస్తిపల్లి, గోవింద్రాల, మద్దులపల్లి, గోపాలపురం తదితర గ్రామాల్లో సీఐటీయు మండల కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలను పురస్కరించుకుని భారీ మోటార్ సైకిల్ ర్యాలీలు, సభలు నిర్వహించారు. జెండాలను ఆవిష్కరణ చేశారు. ఉత్సవాల విశిష్టతను వివరించారు. అమరుల పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దామని ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ పిలుపు నిచ్చారు. కార్మిక చట్టాలను ప్రభుత్వాలు పటిష్టంగా అమలు చేయాలని, బిజెపి సర్కార్ మోడీ నేతృత్వంలో కొనసాగిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేఖ విధానాలను ముక్తకఠంతో తిప్పికొట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా నాయకులు రమ్య, సీఐటీయు నాయకులు బి. రమణ, కె. ఉపేందర్, భాగం రామారావు, సీపీఎం మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్‌రెడ్డి, బాదావత్ శ్రీను, ఇంజం నాగభూషణం, అడపా ఉపేందర్, గుండా వెంకట్‌రెడ్డి, బాలకృష్ణ, అంగన్వాడీ నాయకులు దుగ్గి పాపారాణి, పంచాయితీ వర్కర్స్, నాయకులు నరాటి నాగేశ్వరరావు, బావుసింగ్, సిఐటీయు నాయకులు తాలూరి నాగయ్య, అడపా రామనాథం, ఉప్పరి సూర్యనారాయణ, వరికోళ్ల లక్ష్మీనారాయణ, ఉప్పతల వెంకన్న, టీ. జనార్ధన్, ఏర్పుల శాంతమ్మ, ఎం. భాస్కర్, శ్రీను, కె. నర్సి రెడ్డి, ఏ. రమేష్, కొండలు, రామకృష్ణ, చిలకమ్మ, స్వరూప, ఉపేంద్రమ్మ, నిర్మల, సత్యావతి, ఆహాల్య, ప్రమీల పాల్గొన్నారు.




## కృష్ణారావుకు కవి శ్రేష్ఠ బిరుదు ప్రధానం

కామేపల్లి, మే 1 ప్రభాతవార్త:



కామేపల్లి పిహెచ్‌సిలో ఫార్మసిస్ట్‌గా పని చేస్తున్న కొత్తపల్లి కృష్ణారావుకు ఉగాది పురస్కారంతో పాటు కవి శ్రేష్ఠ బిరుదును ప్రధానం చేశారు. తెలుగు వెలుగు సాహిత్య వేదిక, ఎస్వీ ఫౌండేషన్ వారి సంయుక్త నిర్వహణలో జాతీయ స్థాయి సాహితీ సంబురాలలో కవి శ్రేష్ఠ బిరుదు ప్రధానం చేశారు. తానా తెలుగు భాష ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రతినిధి చిగురుమళ్ళ శ్రీనివాస్ చేతుల మీదుగా అందుకున్నారు. 2019 నుండి తెలుగు వెలుగు సాహిత్య వేదిక 100అంతర్జాల కవి సమ్మేళనంలో పాల్గొని తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందుకున్నారు. పురస్కారం, కవి శ్రేష్ఠ బిరుదును అందుకున్న కొత్తపల్లి కృష్ణారావును డాక్టర్ నెల్లూరి చందన, ఎల్‌టీ కల్లూరి ఉమా మహేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ అనురాధ, సూపర్‌వైజర్ ఎం. రాజు, స్టాఫ్ నర్స్ పుష్పలత, ధనుంజ తదితరులు సోమవారం అభినందించారు.

# వైరాలో ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో మేడే వేడుకలు

వైరా, మే01, ప్రభాతవార్త:

వైరా కాంగ్రేస్ పార్టీ కార్మిక విభాగం ఐఎన్‌టియుసి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ వీరబాబు ఆధ్వరనయంలో వైరాలోని స్థానిక రింగు రోడ్డు సెంటర్ నందు, ఐఎన్‌టియుసి జిల్లా కార్యదర్శి పాలెం భాస్కర్ ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ నాల్గో వార్డు నందు మాటూరుపేట నందు నిర్వహించిన మేడే వేడుకలను టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు ముఖ్య అతిధిగా పాల్గొని ఐఎన్‌టియుసి జెండాలు ఎగరవేయడం జరిగింది. కార్మికులందరికీ మిఠాయిలు పంచిపెట్టి మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కట్ల రంగారావు మాట్లాడుతూ దేశ సంపదక సృష్టికి, ప్రపంచ ప్రగతికి కార్మికుల శ్రమ మూలమని ఆయన పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక



విధానాలపై కాంగ్రేస్ పార్టీ పోరాటం చేస్తుందని, రానున్న ఎన్నికల్లో కార్మికులు కాంగ్రేస్ పార్టీ పక్షాన నిలబడి అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కాంగ్రేస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో తోడ్పడాలని ఆయన విజ్ఞపినత చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి జిల్లా కార్యదర్శి పానెం భాస్కర్, ఐఎన్‌టియుసి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ వీరబాబు, వైరా మత్స్యశాఖ సొసైటీ డైరెక్టర్ గుడిమ్లల రతనతయ్య, రేచర్ల నాగేశ్వరరావు, యామాల కిరణ్, రేచర్ల రాముడు, పాణ్యం బాలరాజు, అంబడపూడి రామకృష్ణ, రేచర్ల పుల్లయ్య, అంబడపూడి నాగరాజు, బల్లూరి వెంకన్న, షేక్ మస్తాన్, కన్నెగంటి రాజా, కంభంపాటి సత్యనారాయణ, అంబడిపూడి అబ్రహం, అబ్బూరి కాంతయ్య, తాండ్ర రాంబాబు, వెంపటి రంగారావు, అంబడిపూడి కాంతయ్య, తాండ్ర రాంబాబు, వెంపటి రంగారావు, అంబడిపూడి శ్రీను, గుత్తికొండ నవీన్, అజయ్, ముత్తమాల ప్రవీణ్, రాఖీ, మురళి, నరేష్, మోహన్‌రావు, అంబడిపూ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి మాత అమ్మవారి జయంతి



వైరా, మే01, ప్రభాతవార్త:

వాసవి మాత జయంతిని పురస్కరించుకొని వైరాలోని ఆర్యవైశ్య సోదరసోదరీమణులు స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు ఉన్నటువంటి వాసవి మాత గుడి నందు ఉదయం అమ్మవారికి అభిషేకం, పూజా కార్యక్రమం, మంగళహారతులు నిర్వహించి సాయంకాలం అమ్మవారి శోభయాత్ర నిర్వహించిన అనంతరం ఉన్నత పదవులు సాధించిన ఆర్యవైశ్య సోదరులు 30 సంవత్సరాలుగా ఏకగ్రీవంగా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షునిగా కొనసాగుతున్న వనమా విశ్వేశ్వరరావుకు, లయన్స్‌క్లబ్ జిల్లా విడిజి2గా ఎన్నికైన నంబూరు మధుకు, వైరా నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షునిగా నియమింపబడిన డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తికి, కోదండ రామాలయం చైర్మన్‌గా నియమింబపడిన మిట్టపల్లి సత్యంబాబుకు, మండల పట్టణ మహిళా ఆర్యవైశ్య సంఘాల సోదర సోదరీమణులు ఘనంగా సన్మానించారు. అనంతరం పేద ఆర్యవైశ్యుడు అయిన ఉడత శ్రీనివాసరావకు రూ. 32116లు ఆర్యవైశ్యసోదరుల ధాతృత్వంతో అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి నూకల వాసు, జిల్లా అధికార ప్రతినిధి వజినేపల్లి చక్రవర్తి, స్పోర్ట్స్ కమిటీ కార్యదర్శి పెనుగొండ ఉపేంద్రరావు, వనమా కళ్యాణ్, కొప్పురావూరి శబరినాథ్, ఎంగ్రపూడి శంకర్, మిట్టపల్లి కిరణ్, వేముల కిషోర్, తెల్లాకుల సందీప్, కటకం శివ, మిట్టపల్లి విజయ్, ఉదయ్‌తేజ్, అనుముల రాకేష్, రాయల నారాయణరావు, డాక్టర్ సతీష్‌నీల, డాక్టర్ ఆశాజ్యోతి, వనమా చిన్ని, నూకల అన్నపూర్ణ, రాయల అన్నపూర్ణ, మిట్టపల్లి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## హనుమాయమ్మ, శ్రీనివాసరావు దంపతుల పెళ్లిరోజు

వైరా, మే01, ప్రభాతవార్త:

లయన్స్‌క్లబ్ ఆఫ్‌వైరా వారి ఆధ్వర్యంలో సోమవారం లయన్ కన్యదారి హనుమాయమ్మ, శ్రీనివాసరావు దంపతుల పెళ్లిరోజు పురస్కరించుకొని వైరా వేద పాఠశాలన ందు గోశాలలో 33కోట్ల దేవతలు నిలయమైన గోవులను ఆరాధించాలని, కాపాడుకోవాలని, వాటి ద్వారా ఎన్నోరకాల ఉపయోగాలు ఉన్నాయని పిడిజి డాక్టర్ కాపా మురళీకృష్ణ, విడిజి2 నంబూరి మధుసూదనరావు తెలిపారు. స్థానిక వేద పాఠశాల యందు జరిగిన కన్యదారి హనుమాయమ్మ, శ్రీనివాసరావు పెళ్లిరోజు పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని వేద పాఠశాలల్లో సాయిశ్వరునికి అభిషేకం, పూజలు అనంతరం గోపూజ నిర్వహించి పెళ్లిరోజున పురస్కరించుకొని గోశాలకు గోగ్రాసం, తౌడు, శనగ చెక్క, పెసర పొట్టు, మినప పొట్టు రూ. 3వేలు విలువ కలిగిన ఆహార పదార్థాలను గోశాల



యాజమాన్యానికి అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేంద్రరావు, డిస్ట్రిక్ట్ చైర్మన్ చింతనిప్పు వెంకటయ్య, చింతలపూడి వెంకటేశ్వరరావు, అబ్బూరి రమేష్, చింతోజు సీత, సైదులు, వాసవి వేద పాఠశాల గురువులు, శిష్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా మేడే

వైరా, మే01, ప్రభాతవార్త:

సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ పరిధిలో గండగలపాడు, లాలాపురం, సోమవరం, బ్రాహ్మణపల్లి, పల్లిపాడులో మేడే ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు బోడేపూడి భవనం వద్ద జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1886లో మే1వ తారీఖున చికాగో నగరంలో కార్మికులు చిందిన రక్తంతో కార్మికులారా ఏకం కాండని నినాదాన్ని చాటారన్నారు. ఈనాడు కేంద్రంలో ఉన్న బిజెపి రద్దు చేసి కార్మికుల పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తుందని అన్నారు. రాబోయే కాలంలో కార్మిక కర్షక మైత్రితో కేంద్రంలో బిజెపిని ఓడించడమే మన హక్కుల్ని రక్షించుకోగలుగుతామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో



పట్టణ నాయకులు చింతనిప్పు చలపతిరావు, బోడపట్ల రవీంద్ర, మల్లెంపాటి రామారావు, మచ్చా మణి, బొంతు సమత, హరి వెంకటేశ్వరరావు, కొంగర సుధాకర్, పైడిపల్లి సాంబశివరావు, అనుమోలు రామారావు, గుమ్మా నర్సింహారావు, బెజవాడ తోట కృష్ణవేణి, వీరభద్రం, ఓర్సు సీతారాములు, పాపగంటి రాంబాబు, సంక్రాంతి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులంతా కలిసి ఐక్యంగా పోరాడుదాం

కొత్తగూడ, మే 1, ప్రభాతవార్త

కార్మికులు హక్కుల కోసం పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడుదామని సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు తమ్మిశెట్టి ప్రసాద్, ఉపాధ్యక్షుడు పోడంకంటి యాకన్న, కోశాధికారి గణేష్‌లు అన్నారు. మేడే వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సిఐటియు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వాలు కార్మికులకు వ్యతిరేకంగా చట్టాలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మన హక్కులను సాధించుకునేందుకు మనమే కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చేర రాజు, హనుమంతు, రవి, ప్రభాకర్, సుబ్రహ్మణ్యం, బాలాజీ, గిరి అంబటి మల్లేష్, మురళి, మోనగిరి, ప్రభాకర్ లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## మా పంచాయతీ కార్యదర్శిని రెగ్యూలర్ చేయండి

నల్లబెల్లి, మే 1, ప్రభాతవార్త

మా గ్రామ పంచాయతీ కార్యదర్శి పదవిని రెగ్యూలర్ చేయాలని వినూత్న రీతిలో గ్రామ పంచాయతీ పాలకవర్గం నిరసన తెలిపిన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కొండాయిల్‌పల్లి గ్రామంలో చోటుచేసుకుంది స్థానిక సర్పంచ్ మామిండ్ల మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మా గ్రామపంచాయతీలో తాత్కాలిక పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న కార్యదర్శిని రెగ్యూలర్ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌కు లేక రాయడంతో పాటు ప్లాకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే పంచాయతీ కార్యదర్శులను తాత్కాలిక ఉద్యోగుల నుండి పర్మినెంట్ ఉద్యోగులుగా చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, మల్టీ పర్పస్ వర్కర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో కార్మికుల సంబురాలు





దమ్మపేట, మే 1 (ప్రభాతవార్త)

కార్మికుల దినోత్సవం పురస్కరించుకొని మండల వ్యాప్తంగా ఉన్న పలు కార్మిక సంఘాల నాయకులు, సభ్యులు మేడే వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా కార్మిక సంఘాల వద్ద జెండా ఆవిష్కరణలు చేసి నినాదాలు చేశారు. స్థానిక సిపిఎం పార్టీ అనుబంధ సిఐటియు ఆధ్వర్యంలో జిసిసి హమాలీలు మండలంలో ప్రదర్శనలు నిర్వహించారు. అదే విధంగా సిపిఐ అనుబంధ ఎఐటియుసి ఆధ్వర్యంలో, సిపిఐఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో ప్రదర్శనలు నిర్వహించి కార్మిక జండాలను ఆవిష్కరించారు. మండల కేంద్రం దమ్మపేటతో పాటు మండలంలోని పలు గ్రామాల వద్ద కార్మిక జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల బాధ్యులు కార్మిక చట్టాలు, వాటి అమలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కనీస వేతన చట్టం అమలు చేయాలని, కార్మిక, కర్షక ప్రజల ప్రయోజనాల కొరకు పరిపాలన కొనసాగించడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందినాయని ప్రజల హక్కుల కోసం కార్మికుల హక్కులను కాపాడుకోవడం కోసం ఈ దేశంలో కార్మికవర్గం ఉద్యమం ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు, కార్మిక వర్గాల పోరాటాలతోనే హక్కులు సాధ్యపడతాయని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాపంథా నాయకులు అమర్లపూడి రాము, మడకం సహదేవుడు, వాడె నర్సింహారావు, బండి ఆదినారాయణ, దారబోయిన రాఘవులు, కార్తీక్, సోయం రాంబాబు, కాక రమేష్, సిపిఎం నాయకులు మోరంపూడి శ్రీనివాసరావు, దొడ్డా లక్ష్మీనారాయణ, కొప్పుల శ్రీను, భోగ్యం సత్యనారాయణ, కామినేని రమేష్, మునగా కృష్ణ, కోడూరి కృష్ణ, నాగరాజు, సిపిఐ నాయకులు నాయకులు యార్లగడ్డ భాస్కరరావు, ఎస్‌కె దస్తగిరి, తంగెళ్ళమూడి శివకృష్ణ, సంకుపాక ధర్మ, నాగార్జున, నల్ల ప్రసాద్, జాన్‌బీ, శాంతి, జానీబేగం, నాగమణి, పందేటి చెన్నారావు, బసవయ్య, మోహన్‌రావు,రాములు తదితరులు పాల్గొన్నారు.




## యం.పి.డి.ఓ గా బాధ్యతలు చేపట్టిన డి.అన్నపూర్ణ

అన్నపురెడ్డిపల్లి, మే 01, (ప్రభాతవార్త)



మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా డి.అన్నపూర్ణ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఈమె చంద్రుగొండనుండి సాధారణ బదిలీపై అన్నపురెడ్డిపల్లి రాగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్న జి.రేవతి చంద్రుగొండకు బదిలీ వెళ్ళారు.ఈ సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండల అభివృద్ధికిఅధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు సహకరించాలని కోరారు.

## ముగిసిన పెద్దమ్మతల్లి జాతర



అన్నపురెడ్డిపల్లి, మే 01, (ప్రభాతవార్త)

మండల కేంద్రంలో గత ఐదురోజులుగా జరుగుతున్న కంచు పెద్దమ్మతల్లి జాతర సోమవారంతో ముగిసింది.తెల్లవారుజామున నిర్వహించిన అమ్మవారి అగ్నిగుండ ప్రవేశం ఆకర్షణగా నిలిచింది. అనంతరం హరిహర ఫౌండేషన్‌వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాసరావుచే ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని గ్రామ పెద్దలతో కలిసి అంకమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనిఅమ్మవారి అన్నప్రసాదాలు స్వీకరించారు. అనంతరం నిర్వహించిన పోతురాజు, పెద్దమ్మతల్లి కళ్యాణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ సభ్యులుధారావతు పుల్లారావు, ధారావతు వెంకటేశ్వర్లు, బాసింగ్, రాముడు లు అన్ని ఏర్పాట్లు చేశారు.

# రెప రెప లాడిన కార్మిక జెండాలు

## పేటలో కార్మిక సంఘాల భారీ ప్రదర్శనలు

అశ్వారావుపేట రూరల్/ అశ్వారావుపేట టౌన్, మే 1 (ప్రభాతవార్త):





కార్మిక దినోత్సవం మేడే వేడుకలను మండల కేంద్రం అశ్వారావుపేటతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కార్మిక సంఘాలు, అనుబంధ సంఘాల యూనియన్ల ఆధ్వర్యంలో ప్రదర్శనలు చేసి కార్మిక జెండాలను ఎగురవేశారు. దీంతో పట్టణంలో ప్రధాన వీధులు ఎరుపుమయంగా మారాయి.

సిపిఎం ఆధ్వర్యంలో:

సిపిఎం, సిఐటియుల ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా నాయకులు కొక్కెరపాటి పుల్లయ్య మాట్లాడుతూ ప్రపంచ దేశాలన్నింట కష్టజీవులు జరుపుకునే ఏకైక పోరాట దినం మేడే అని అన్నారు. 8గంటల పనిదినం కోసం లక్షలాది కార్మికులు రక్తం చిందించిన రోజుగా మేడే చరిత్రలో నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిట్టల అర్జున్, చిరంజీవి, అప్పన్న, కామేశ్వరరావు, జగన్నాధం, ఉదయ్, లక్ష్మీనారాయణ, వెంకన్న, భవన నిర్మాణ కార్మికులు, హమాలీ,గ్రామ పంచాయతీ, రిక్షా, విఒఎలు తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ ఆధ్వర్యంలో:

సిపిఐ అనుబంధ ఎఐటియుసి ఆధ్వర్యంలో 137వ మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి కార్మిక జెండాలను ఆవిష్కరించారు. కార్మికుల హక్కులు, చట్టాల కోసం ఐక్యంగా పోరాడి సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ సలీమ్, గన్నెన రామకృష్ణ, రఫీ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సిపిఐఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో:

మేడే సందర్భంగా సిపిఐఎంఎల్ ప్రజాపంథా ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో అశ్వారావుపేటలో సోమవారం 50 ఆటోలతో ప్రదర్శన జరిపారు. ప్రధాన సెంటర్‌లలో జెండాలు ఎగురవేసి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జి ప్రభాకర్ మాట్లాడుతూ 137 సంవత్సరాల క్రితం చికాగో నగరంలో కార్మికులు చిందించిన రక్తం నుండి ఎర్రజెండా పుట్టిందని ఆనాటి నుండి ఆ జెండా ప్రపంచ కార్మికులకు అండగా ఉందని అన్నారు. కార్మికుల కనీస వేతనం పెంపుదలకై, భద్రతకై పని గంటల తగ్గింపుకై పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కంగాల కల్లయ్య, కుంజా అర్జున్, వాసం బుచ్చిరాజు, సతీష్, భీమరాజు, బాలకృష్ణ, జక్కుల వెంకటేశ్వరావు, కంగాల భూలక్ష్మి, రాంబాబు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు

అన్నపురెడ్డిపల్లి, మే 01, (ప్రభాతవార్త)



మండలంలో కమ్యూనిష్టు పార్టీలు, అనుబంధ సంఘాలు, కార్మిక సంఘాలు సోమవారం మేడే వేడుకలనుఘనంగా నిర్వహించారు. తొట్టిపంపు గ్రామంలో సిపిఐ మండల కార్యదర్శి ఊకే నారాయణ, అన్నపురెడ్డిపల్లిలో సిఐటియుభవన నిర్మాణ కార్మికులు, జానకీపురం, బుచ్చన్నగూడెం, రాజాపురం గ్రామాలలో సిపియం జిల్లా కమిటీ సభ్యుడుకొండపల్లి శ్రీధర్, మర్రిగూడెం గ్రామంలో సిఐటియు మండల నాయకులు జంగిలి వెంకటరత్నం జెండా ఎగురవేసిమండల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రమ జీవుల, కష్ట జీవులకోసం పోరాడి సాధించుకున్న హక్కుల ఫలితంగానే ఈనాడు శ్రామిక కుటుంబాలు సంతోషంగా ఉన్నాయన్నారు.కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉండేది ఎర్రజెండానే అన్నారు. ఈ కార్యక్రమాలలో ఆటో యూనియన్, హమాలీయూనియన్, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న సినీ నటుడు సుమన్

అశ్వారావుపేట రూరల్, (ప్రభాతవార్త):





ప్రముఖ నటుడు సుమన్ సోమవారం మండలంలో సందడి చేశారు. మండల పరిధిలోని రెడ్డిగూడెం పంచాయతీలో గల సమ్మక్క, సారలమ్మల ఆలయాన్ని సుమన్ దర్శించుకున్నారు. ఆయన స్వంత పనుల మీద ఆంధ్రా ప్రాంతం భీమవరం వచ్చిన నేపథ్యంలో తిరుగు ప్రయాణంలో మండలంలోని తిరుమలకుంటలో గల ఆయన అభిమానుల కోరిక మేరకు సుమన్ తిరుమలకుంట వచ్చారు. ఈ నేపథ్యంలో పలువురితో ముచ్చటిస్తూ ఈ ప్రాంత స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బండారుగుంపులో గల సమ్మక్క సారలమ్మ దేవాలయాన్ని సందర్శించి పూజల్లో పాల్గొన్నారు. అక్కడికి వచ్చిన అభిమానులతో ఫోటోలు దిగి కొంత సమయం వారితో సందడి చేశారు. ఈ క్రమంలో పలువురు సుమన్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన ఆయన అభిమానులు పలువురు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలుపై రైతులు అధైర్యపడకండి

దమ్మపేట, మే 1 (ప్రభాతవార్త):

ప్రకృతి విపత్తుగా కాలానికి వ్యతిరేకంగా అకాల వర్షాలు పడుతున్న క్రమంలో ఆదివారం రాత్రి మండల వ్యాప్తంగా పెద్ద మొత్తంలో వర్షపాతం నమోదు కాబడిందని దమ్మపేట సొసైటీ అధ్యక్షులు రావు జోగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం మాట్లాడుతూ వర్షం కారణంగా మండలంలో చేతికొచ్చిన పంట సగం పంట కల్లాల్లో, సగం కోతకు సిద్ధంగా ఉన్న కారణంగా ధాన్యం సేకరణ పట్ల రైతులు అధైర్య పడవద్దన్నారు. ప్రభుత్వం వారికి అండగా ఉంటూ ప్రతీ గింజను కొనుగోలు చేసే విధంగా చూస్తుందని పేర్కొన్నారు. వర్షాలు పడుతున్న క్రమంలో ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని అధికారులను సూచించారు. ధాన్యం కొనుగోలు పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కొన్నా కొనకపోయినా యాసంగివంటను రాష్ట్ర ప్రభుత్వమే కొంటుందన్నారు.

## విఓఎలకు జనసేన అన్నదానం:

అశ్వారావుపేట రూరల్, మే 1 (ప్రభాతవార్త):



గత 15 రోజులుగా న్యాయమైన డిమాండ్ల సాధనకై నిరవధిక సమ్మె చేస్తున్న ఐకెపి విఓఎలకు జనసేన ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జనసేన నియోజకవర్గ కోఆర్డినేటర్ డేగల రామచంద్రరావు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ గ్రామ దీపికల సమస్యలపై స్పందించాలని కోరారు. అనంతరం 40 మంది గ్రామ దీపికలకు మేడే కార్మిక దినోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దామెర బాబి, ఇస్లావత్ వినోద్, అద్దూరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమిస్తేనే భవిష్యత్

కారేపల్లి, ప్రభాతవార్త, మే 1

సమస్యల సాధనకోసం ఉద్యమిస్తేనే భవిష్యత్ ఉంటుందని బడుగు బలహీనవర్గాలకు అండగా ఎర్రజెండా ఉంటుందని నేతలు తెలిపారు. సింగరేణి మండలంలో సోమవారం సిపిఎం, సిఐటియు, ఎన్డీ, ఐఎఫ్‌టియు, సిపిఐ ఆధ్వర్యంలో కారేపల్లి క్రాస్ రోడ్‌లోని పార్టీ కార్యాలయాలు, ఉసిరికాయలపల్లి, మాదారం, చీమలపాడు, బాజుమల్లాయిగూడెం, గుంపెళ్ల గూడెం, మొట్లగూడెం, మాణిక్యారం, ఎర్రబోడు, గాదెపాడు, గాంధీనగరం, రేలకాయలపల్లి, ఒడ్డు గూడెం, బాగ్యనగర్‌తండా గ్రామాలలో మేడే సందర్భంగా ఎర్రని తోరణాలతో అలంకరించి ఎర్రజెండాను ఎగురవేసి ఉత్సవాన్ని ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల ఐక్యత కోసం పోరాడి విజయం సాధించిన రోజునే ప్రపంచ కార్మిక దినోత్సవం నిర్వహించుకుంటున్నామన్నారు. ప్రభుత్వాల నిరంకుశ పాలన కారణంగానే కార్మికులకు కనీసవేతనాలు లభించటం లేదన్నారు. కార్మికుల శ్రమదోపిడి నిరాటంకంగా కొనసాగుతున్నా ప్రభుత్వాల పనివిధానాలు మారలేదని ఆరోపించారు. కార్మికుల ఐక్యత సమస్యల సాధనకు పోరాడుతామని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం జిల్లా నాయకులు కె నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె నరేంద్ర, వజ్జా రామారావు, ఎంపిటిసి వడ్డె అజయ్‌బాబు, సర్పంచ్‌లు బానోతు బన్సీలాల్, హలావత్ ఇందిరాజ్యోతి, సిపిఐ నాయకులు రాయల రామారావు, సంగయ్య, కరవతి సీతారాములు, ముళ్ల ఏకాంబరం, తుమ్మోజు రామ్మూర్తి, పాపిన్ని నాగేశ్వరరావు, పొడుగు పెంటయ్య, కె రామ్మూర్తి, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

**సిఐటియు ఆధ్వర్యంలో..**

కారేపల్లి బిల్డింగ్ వర్కర్స్, హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సినిమా హాల్ సెంటర్‌లో కేలోతు రవి, పారెస్ట్ ఆపీసు సెంటర్‌లో ఆరెల్లి శ్రీరాములు, నాయకులు శనగ రాంబాబు, వీరయ్య, ముక్కా సీతారాములు,



లాలయ్య, సారయ్య, వెంకన్న, పాల్గొన్నారు.

విశాఖ స్టీలు ప్లాంటు అనుబంధ మాదారం డోలమైట్ మైన్‌లో మేడే దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వి నరసింహారావు, గుర్రం వెంకటేశ్వర్లు, శ్యామ్‌లాల్, బాదావత్ కృష్ణ పాల్గొన్నారు.

### ఎఐటియుసి ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు

కారేపల్లి, ప్రభాతవార్త, మే 1

సింగరేణి మండలం మాదారంలో ఎఐటియుసి సిపిఐల ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి నేతలు కొల్లి వీరయ్య, వీరునాయక్, రామారావులు మాట్లాడుతూ కార్మికులకు పనిగంటల కల్పనతో పాటు కనీస వేతనాల కోసం పోరాడిన ఫలితంగానే ఎన్నో సమస్యలు సాదించామన్నారు. ఈ కార్యక్రమంలో కప్పెర సూరమ్మ, పాపిన్ని సత్యనారాయణ, సహదేవ్, బాలాజీ, జగదీష్, సంగయ్య, తదితరులు పాల్గొన్నారు.




### బిఆర్ఎస్ కార్యాలయం వద్ద మేడే వేడుకలు

కారేపల్లి, ప్రభాతవార్త, మే 1



మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ముందు సోమవారం మేడే దినోత్సవం నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్‌లు జెండాను ఎగురవేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల శ్రేయస్సు కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలుచేస్తుందన్నారు. సచివాలయం ప్రారంభం రోజున 5వేలమందికి పైగా ఉద్యోగులను పర్మినెంటు చేస్తూ కెసిఆర్ సంతకం చేసారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, అజ్మీర వీరన్న, బానోతు వీరన్న (చక్రం), బానోతు కోటి, రఘు, షఫీ, చందు, తొగర శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

జమా మసీదుకమిటి సభ్యులకు సన్మానం

నూతనంగా ఎన్నికైన జమా మజీదు కమిటి సభ్యులను మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు ఉమాశంకర్ ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. కమిటి అధ్యక్షుడిగా ఎన్నికైన షేక్ మునీరుద్దీన్, ఉపాధ్యక్షులుగా షేక్ షఫీ, మైనార్టీ అద్యక్షులు గౌస్‌పాషాతోపాటు సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో షేక్ యాకూబ్ పాషా, యాకూబ్ ఆలీ, షేక్‌సర్దార్, షంషుద్దీన్, పటాన్ ఉద్దండ్‌ఖాన్, మతిన్, ఫారుక్, తదితరులు పాల్గొన్నారు.

# తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి: పువ్వాళ్ళ

వైరా, మే01, ప్రభాతవార్త:

వైరా మండలం దావాపురం, గరికపాడు, విప్పలమడక గ్రామాల్లో అకాల వర్షానికి తడిచిన వరి ధాన్యం పంట కల్లాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో సాగు చేసిన వరి పంట అకాల వర్షానికి తీవ్రంగా దెబ్బతిందని అన్నారు. గత 25 రోజులుగా రైతులు వరికోతలు కోసి పంట కల్లాల్లో ఎండబెట్టిన రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుందని విమర్శించారు. అకాల వర్షాల వలన వరి పంట తడిసి మొలకెత్తి దశకు చేరుకున్నాయని, ప్రభుత్వం కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తుందని విమర్శించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ మాటలకే తపనప చేతలు ప్రభుత్వం కాదని అన్నారు. అకాల వర్షాలకు మొక్కజొన్న, వరి పంటలు దెబ్బతిన్నాయని, కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకుండా ఇబ్బందులకు గురిచేస్తుందని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ అధ్యక్షులు షేక్ ఉస్సేన్, వైరా



మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, కాంగ్రేస్ నాయకులు పాలేటి నర్సింహారావు, పొదిల హరినాథ్, వైరా పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు పమ్మి అశోక్, చింతనిప్పు మాధవరావు, జనార్ధన్‌రెడ్డి, అప్జల్, నడిపి తేజ, తేజావత్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

### వేసవిశిక్షణా శిబిరం ప్రారంభం



కారేపల్లి, ప్రభాతవార్త, మే 1

ఐటిడిఏ భద్రాచలం ఆద్వర్యంలో ప్రాజెక్టు అధికారి పోట్రు గౌతమ్ ఆదేశాల మేరకు సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాలలో సోమవారం ఉచిత వేసవి శిక్షణా శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం మే 1నుండి 15వరకు 9వ తరగతి చదువుతున్న గిరిజన బాలురకు స్పోకెన్ ఇంగ్లీష్, కల్చరల్ ఈవెంట్స్ డాన్స్‌లలో శిక్షణ ఇస్తారు హైదరాబాద్ నుండి ప్రత్యేక నిపుణుల ద్వారా విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో డిడి ఖమ్మం పి కృష్ణానాయక్, ఎసిఎంఓ ఎల్ రాములు, ఎటిడిఓ నర్సింగ్ తిరుమలరావు, పాఠశాల ప్రధానోపాద్యాయులు బి నామా నాయక్, ఎ రాములు , బి వెంకటేశ్వర్లు, శిక్షణా నిపుణులు దుర్గా ప్రసాద్, శ్యాం తదితరులు పాల్గొన్నారు

# మేడే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాములునాయక్

వైరా, మే01, ప్రభాతవార్త:

1886లో చికాగోలోని హే మార్కెట్‌లో జరిగిన కార్మికుల ప్రదర్శన మూలంగా ఆవిర్భవించిన మేడే శుభాకాంక్షలను ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ కార్మికులకు తెలిపారు. కార్మికులపై భారం మోపేలా కేంద్రం వ్యవహరిస్తుందని ఎమ్మెల్యే రాములునాయక్ అనానరు. వైరాలో మిషన్ భగీరథ కార్మిక విభాగం బిఆర్‌టియు మున్సిపాలిటీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకల్లో ఎమ్మెల్యే రాములునాయక్ పాల్గొని మాట్లాడుతూ కెసిఆర్ రాష్ట్ర ఆదాయం పెంచి పేదలకు పంచాలన్న ఆలోచనతో పనిచేస్తున్నారని అన్నారు. కెసిఆర్ పెరిగిన ఆదాయాన్ని ప్రజలకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల రూపంలో ఖర్చు చేస్తుంటే కేంద్రం మాత్రం పేదల పొట్ట



కొడుతుందని అన్నారు. ప్రైవేటీకరణతో ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్‌లు, బడుగు, బలహీన వర్గాలకు అందకుండా పోతున్నాయని అన్నారు. మోడీ ప్రభుత్వం నాలుగు నెలల చట్టాలను తీసుకొచ్చి కార్పొరేట్ కంపెనీలకు వత్తాసు పలుకుతూ కార్మికుల హక్కులను కాలరాస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మిషన్ భగీరథ కార్మిక విభాగం అధ్యక్షులు మద్దెల రవి, దిశ కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జునరావు, జెడ్పిటిసి నంబూరు కనకదుర్గ, మున్సిపాల్ వైస్ ఛైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్‌మహ్మద్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు పసుపులేటి మోహన్‌రావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ దారెల్లి కోటయ్య, కోఆప్షన్ సభ్యులు షేక్ బిబా, నాయకులు కర్నాటి హనుమంతరావు, మచ్చా బుజ్జి, ఏదునూరి శ్రీను, మరికంటి శివ, మిషన్ భగీరథ కార్మిక విభాగం వైరా సబ్ డివిజన్ అధ్యక్షులు రేపాకుల శ్రీనివాసరావు, లింగాల వెంకటేశ్వరరావు, వైరా మున్సిపాలిటీ సిబ్బంది తుమ్మల చిన్ని, ఒర్సు రాజు తదితరులు పాల్గొన్నారు.

### లయన్స్‌క్లబ్ వైరాకు లభించిన మైల్‌స్టోన్ అవార్డు



వైరా, మే01, ప్రభాతవార్త:

హైదరాబాద్‌లో జరిగిన లయన్స్‌క్లబ్ మల్టిపుల్ జిల్లాల కన్వెన్షన్ నందు లయన్స్ క్లబ్ వైరాకు లభించిన మైల్‌స్టోన్ అవార్డును క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావుకు విడిజి2 నంబూరు మధు, పిడిజి డాక్టర్ కాపా మురళీకృష్ణ అందజేశారు. ఈకార్యక్రమంలో రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేంద్రరావు, డిసి చింతనిప్పు వెంకటయ్య, అబ్బూరి రమేష్, చింతలపూడి వెంకటేశ్వరరావు, చింతోజు సీత, కన్నదారి హనుమాయమ్మ, వేద పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కెసిఆర్‌కి వివాహ పత్రికను అందించిన మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్

వైరా, మే01, ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును హైదరాబాద్‌లో సోమవారం మర్యాదపూర్వకంగా వైరా మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల11న ఖమ్మంలో ఇండోఖాతార్‌లో జరిగే తన కొడుకు వివాహ వేడుకకు రావాలని ముఖ్యమంత్రి కెసిఆర్‌కి వివాహ ఆహ్వానం పత్రికను అందించారు.



# అన్నదాతపై ప్రకృతి కన్నెర్ర

### నియోజకవర్గంలో 190 మి.మీటర్ల వర్షపాతం నమోదు

### లబోదిబోమంటున్న రైతన్నలు

*సత్తుపల్లి, మే 1, (ప్రభాతవార్త):* ఆరుకాలం కష్టపడి చెమటోర్చి వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి, పంట చేతికి వచ్చిన సమయంలో కేంద్రాలవద్దకు తీసుకెళ్లి అమ్ముదానికి సిద్ధమైన రైతన్నలకు ప్రకృతి కన్నెర్ర చేయడంతో రైతులు వరి పంటపై పెట్టుకున్న ఆశలు అడియాశలైయ్యాయని లబోదిబోమంటున్నారు. సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివారం రాత్రి కురిసిన అకాల వర్షం, గాలిదుమ్ము ప్రభావం మూలంగా ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకొచ్చి కాటా వేయదానికి సిద్దంగా ఉన్న ధాన్యం నియోజకవర్గవ్యాప్తంగా ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి తల్లాడ, పెనుబల్లి, వేంసూరు, కల్లూరు, సత్తుపల్లి మండలాల్లోని వేలాది బస్తాల ధాన్యం తడిచి ముద్దైందని రైతులు లబోదిబోమంటున్నారు. ధాన్యాన్ని కాటా వేయదానికి కేంద్రాల వద్దకు తీసుకొచ్చిన ధాన్యాన్ని సకాలంలో అధికారులు సేకరించకపోగా, మిల్లర్లు తేమ,తరుగు పేరుతో కొర్రీలు పెట్టడం వల్ల కేంద్రాలలోనే వేలాది బస్తాలు ఆడిపోవడం వల్ల రైతులు తీసుకొచ్చినటువంటి ధాన్యం రాశులపై రాత్రి



వచ్చిన అకాల వర్షం ప్రభావంగా పరదాలు లేక అక్కడక్కడ మాత్రమే పరదాలు క ప్పిన కుప్పలు మినహా మిగతావి తడిచిముద్దయ్యాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కాటా వేసిన బస్తాలు సైతం తడిచి ముద్దయ్యాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అకాల వర్షం నియోజకవర్గ వ్యాప్తంగా 190 మి. మీటర్ల వర్షపాతం నమోదైనట్లు అ ధికారుల లెక్కలను బట్టి చెబుతున్నారు. గాలిదుమ్ము తో వచ్చిన వర్షం వల్ల కుప్పలపై వేసిన పరదాలు లేచి ధాన్యం తడిచిందని రైతులు పేర్కొంటున్నారు. వేంసూరు మండలం అడిసర్లపాడు, కల్లూరుగూడెం, కుంచపర్తి, కల్లూరు మండలంలో పుల్లయ్యబంజర్, లోకారం, కల్లూరు, కిష్టయ్య బంజర్, లింగాల, కొర్లగూడెం, బత్తులపల్లి, మరియు పెనుబల్లి మండలంలో బయ్యనగూడెం, లంకాసాగర్, ముత్తగూడెం, వెంకటాపురం తదితర గ్రామాలలో వర్షాల ప్రభావం మూలంగా ధాన్యం తడిచి ముద్దయ్యిందని ఆయా గ్రామాలకు చెందిన రైతులు



లబోదిబోమంటున్నారు.వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి చేతికి వచ్చిన పంట ప్రకృతి కన్నెర్ర వల్ల తమకు జరిగిన నష్టాన్ని అధికారులు అంచనా వేసి మాకు న్యాయం చేయాలని రైతులు వేడుకుంటున్నారు.

**రైతులకు న్యాయం చేయండి : కాంగ్రెస్ నాయకులు**

ఆత్మీయ సమ్మేళనాల పేరుతో బీఆర్ఎస్ పార్టీ ఆడంబరాలు జరుపుకుంటుందని, వర్షాలకు పంట నష్టపోయి ఇబ్బందులు పడుతున్న రైతులను పట్టించుకోవడం లేదని, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పోటూరి మానవతా రాయ్ ఆరోపించారు. నియోజకవర్గంలో ఒక్క రోజులో కురిసిన అకాలవర్షాల మూలంగా కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యం చేయడంతో ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి తడిచి ముద్దయిందని, కొన్ని చోట్ల ధాన్యం మొలకెత్తడం కూడా జరిగిందని, అట్టి ధాన్యం కేంద్రాలలో తడిచినటువంటి ధాన్యాన్ని అధికారులు పరిశీలించి రైతులకు న్యాయం చేయాలని మానవతారాయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.




### "శ్రమ శక్తి " అవార్డు అందుకున్న గణపనేని



*సత్తుపల్లి, మే 1, (ప్రభాతవార్త):* సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్టు గనిలో విధులు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ అనుబంధ బొగ్గు గని కార్మిక సంఘం నాయకుడిగా ప నిచేస్తున్న గణపనేని శ్రీనివాసరావు సేవలను గుర్తించి రాష్ట్ర కార్మికశాఖ 'శమ శక్తి' అవార్డుకు ఎంపికైయ్యారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా హైదరాబాదులో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో సోమవారం ఏర్పాటు చేసిన మేడే ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సీహెచ్ మల్లారెడ్డి చేతుల మీదుగా గణపనేని శ్రీనివాసరావుకు శ్రమశక్తి అవార్డు మరియు ప్రశంసా ప త్రాన్ని అందించి మంత్రి ఘనంగా శాలువాతో సన్మానించారు. 35 ఏళ్లపాటు ప్రభుత్వ రంగంలో విధులు నిర్వహిస్తూ, 22 ఏళ్లపాటు రాజకీయ అనుబంధ యూనియన్‌లో వివిధ హోదాలలో పనిచేస్తూ గణపేని కార్మికులు, అ ధికారుల పట్ల ఉత్తమ ఉద్యోగిగా గుర్తింపు పొందారు. ప్రతి ఏడాది రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ ఆధ్వర్యంలో మేడే పురస్కార బహుమతుల సందర్భంగా టిబిజికెఎస్ నేత గణపనేని శ్రీనివాసరావుకు రాష్ట్ర కార్మిక శాఖ స్నేహపూర్వకభావ పారిశ్రామిక సంబంధాలు మరియు కార్మిక సంక్షేమానికి విశేష కృషి చేసినందుకు గాను ఈ శ్రమ శక్తిఅవార్డుకింద గణపనేని శ్రీనివాసరావు ఎంపికయ్యారు. శ్రమ శక్తి అవార్డును అందుకున్న గణపనేని శ్రీనివాసరావుకు కార్మికులు, సూపర్‌వైజర్లు, ఉద్యోగులు, అభిమానులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

### బాధితుల కుటుంబాలకు ఎమ్మెల్యే సండ్ర ఆర్థిక సహాయం

*కల్లూరు, మే 1, (ప్రభాతవార్త)* ఇటీవల కల్లూరు మేజర్ గ్రామపంచాయితీ పరిధిలోని అంబేద్కర్ నగర్, విద్యానగర్ కాలనీకు చెందిన నిరుపేద మహిళలు కూలీ పనుల నిమిత్తం ఆటోలో వెళుతూ ఏన్కూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళలు మృతిచెందగా, పలువురు మహిళలకు తీవ్రగాయాలు అయ్యాయి. సోమవారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వారిని పరామర్శించారు. మృతిచెందిన మహిళలు బీరవల్లి వెంకటమ్మ, వేము వరమ్మల చిత్రపటాలకు నివాళులర్పించారు. వారికి ఒక్కో కుటుంబానికి రూ. 20 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. క్షతగాత్రులు బర్రె శాంతమ్మ, వాడపల్లి సంధ్య, ఉబ్బన మేరమ్మ, ఉబ్బన సుభద్ర దామాల మంజరి, కాశిమళ్ళ దేవకర్ణ, ఉబ్బన సుజాత, కోటా శారద, ఉబ్బన రాణి, మేకల శాంత, మేకల సువార్తలకు మొత్తం రూ. 60 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో ఘనంగా మేడే వేడుకలు

*సత్తుపల్లి, మే 1, (ప్రభాతవార్త):* ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా సింగరేణిలో కార్మికులు సోమవారం మేడే వేడుకలు జరుపుకున్నారు. సత్తుపల్లిలోని జేవీఆర్ ఓసీ నందు తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం అసిస్టెంట్ పిట్ సెక్రటరీ ఉపేంద్రాచారి ఆధ్వర్యంలో మేడే జెండాను ఎగురవేశారు. అనంతరం మేడే విశిష్టతను వివరించి అనంతరం మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంల ఆ సంఘం సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ బొంతు రమేష్‌బాబు, సేఫ్టీ కమిటీ సభ్యులు భరోత్ శ్రీనివాస్, ఐవి. రెడ్డి, మైన్స్ కమిటీ మెంబర్ ఆర్. సురేష్, అంబోజు ప్రవీణ్ తదితరులు



పాల్గొన్నారు.

ఏఐటియూసి ఆధ్వర్యంలో : ప్రపంచా కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏఐటియూసీ ఆధ్వర్యంలో సోమవారం కిష్టారం ఓసీలో బ్రాంచ్ ఆర్గనైజర్ మరియు పిట్ కార్యదర్శి భరణి, కిషోర్‌లు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేడే వేడుకల యొక్క విశిష్టతను



కార్మికులకు వివరించారు. అనంతరం మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ స్టాఫ్ పిట్ కార్యదర్శి గంగా ధరణి, నాగేశ్వరరావు, భానోత్ హరిబాబు, శ్యామల వెంకటేశ్వర్‌రావు, కొంగా కొమరయ్య, తదితరులు పాల్గొన్నారు.

### తల్లాడలో ఘనంగా మే డే వేడుకలు

*తల్లాడ, మే 1, (ప్రభాతవార్త)* తల్లాడ మండలంలో సోమవారం మే డే ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. సిఐటియు, ఐఎఫ్‌టియూ ఆధ్వర్యంలో తల్లాడలో వేరు వేరుగా ర్యాలీలు నిర్వహించి, నినాదాలు చేసుకుంటూ ప్రదర్శన నిర్వహించారు. ర్యాలీలో సిపిఎం జిల్లా నాయకులు తాతా భాస్కరరావు, షేక్ మస్తాన్, చల్లా నాగేశ్వరరావు, చిర్రా లింగయ్య, ఐఎఫ్‌టియూ ర్యాలీలో షేక్



లాల్‌మియా, డి. శ్రీనివాసరావు పాల్గొన్నారు. తల్లాడ గ్రామ పంచాయితీ వద్ద జరిగిన వేడుకల్లో షేక్ చాంద్ జెండా ఆవిష్కరించారు. పినపాకలో బీఆర్ఎస్, సిఐటియు ఆధ్వర్యంలో జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో షేక్



నజీర్‌సాహెబ్, తాళ్ళూరి నరసింహం, కాంపాటి జమలయ్య, ముత్తారావు, శశికుమార్, సంగసాని శ్రీహరి, తాళ్ళూరి వేలాద్రి, మల్లిక, పి. శ్రీకాంత్, సుజాత, కె. బాబూరావు, బాలరాజు, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*తల్లాడ, మే 1, (ప్రభాతవార్త)*



మండల పరిధిలోని కొత్త వెంకటగిరి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు గోవిందు శ్రీనివాసరావు, మారెళ్ల దేవేందర్, దిరిశాల వెంకట నర్సయ్య, దిరిశాల నరేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

### పెనుబల్లిలో మే డే

*పెనుబల్లి, మే 1, (ప్రభాతవార్త)* 137వ మే డే ఉత్సవాలను మండల కేంద్రమైన పెనుబల్లిలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని వియం. బంజర్‌లో 12 ప్రాంతాల్లో సిఐటియు జెండాలు ఎగురవేసి, 250 మందితో ప్రదర్శన చేశారు. సిపిఎం దిమ్మె వద్ద సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్‌రావు, సిఐటియు వద్ద తాండ్ర రాజేశ్వరరావు, హమాలీ వర్కర్స్ యూనియన్ దిమ్మె వద్ద మిద్దే స్వామి, భవన నిర్మాణ కార్మికుల భవనం వద్ద కొప్పుల గోవిందరావు, పెయింటర్స్ వర్కర్స్ వద్ద వేల్పుల కనకయ్య, ఆటో వర్కర్స్ యూనియన్



ఆధ్వర్యంలో శ్రీనివాసరావు, గుజ్జా వెంకటేశ్వర్లు, కొప్పుల కృష్ణ, సెంట్రింగ్ వర్కర్స్ ఆధ్వర్యంలో ఇమ్మడి కృష్ణ తదితరులు జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గాయం తిరుపతిరావు, నల్లమల్ల అరుణ్ ప్రతాప్, కంటే సత్యం, ప్రసాద్, బుడ్డియ్య, దొంతు మాధవరావు, దేశిని వెంకటేశ్వరరావు, రమేష్, వత్సవాయి శ్రీనివాసరావు, మిద్దే చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

**ఇఫ్టూ ఆధ్వర్యంలో....**

భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఇఫ్టూ) ఆధ్వర్యంలో మండల పరిధిలోని మండాలపాడు గ్రామ పంచాయితీ లంకాసాగర్ క్రాస్ రోడ్‌లోని రైస్ మిల్ వద్ద హమాలీలు, పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఔట్ సోర్సింగ్ కార్మికులు జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె. పుల్లారావు, ఎ.శరత్, గంగాధర నరసింహారావు, పాపారావు, కె. రమేష్, కాటినేని శ్రీనివాసరావు, బీరెల్లి లాజర్, మాచిబోయిన వెంకట నరసయ్య, వసంత వెంకటి, వల్లెబోయిన వెంకటేశ్వరరావు, కోలా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

### వరి పంటకు నష్టపరిహారం చెల్లించాలి

*తల్లాడ, మే 1, (ప్రభాతవార్త)*



గత రెండు రోజుల నుండి కురుస్తున్న అకాల వర్షానికి నష్టపోయిన వరి పంటకు నష్టపరిహారం చెల్లించాలని బిజెపి మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని బిల్లుపాడులో కొనుగోలు కేంద్రాన్ని ఆయన సోమవారం సందర్శించిన అనంతరం మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాయల రమేష్, వేముల వెంకట నారాయణ, ఉపేందర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా నేలకొండపల్లిలో మేడే వేడుకలు

*నేలకొండపల్లి, మే 1 ప్రభాతవార్త:*

మేడే పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం నేలకొండపల్లి నందు బిఆర్ఎస్, కాంగ్రేస్, సిపిఎం, సిపిఐఎంఎల్ ప్రజాపంధా పార్టీలు వాటి అనుభంద కార్మిక సంఘాలైన బిఆర్ఎస్ కార్మిక విభాగం, ఐఎన్టియుసి, సిఐటియు, ఐఎఫ్టియు, భవన నిర్మాణ కార్మిక సంఘం, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, ప్రయివేట్ ఎలక్ట్రికల్ అసోసియేషన్ వివిద కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. స్దానిక సివిల్ సప్లయ్ గోడౌన్, వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ జండాలను



నేలకొండపలి ్ల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య

ఎగురవేసారు. అనంతరం, కార్మికులకు ఆయన మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్మిక విభాగం హమాలీలు పగిడికత్తుల రాంబాబు, తురక వీరభద్రం, పల్లపు రాజు, బండి ఉపేందర్, మేకల బాబు, పల్లపు ఆదినారాయణ, రేపాకుల సైదులు, గడ్డం గురవయ్య, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల బిఆర్ఎస్ నాయకులు కోటి సైదారెడ్డి, కొండా కనకప్రసాదు, అనగాని నర్సింహరావు, కందరబోయిన భానుప్రసాదు, చింత వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్



నందు ఐఎన్టియుసి పతాకాన్ని కాంగ్రేస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య ఎగురవేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్, ఐఎన్టియుసి నాయకులు గోపి ఉపేందర్‌రావు, కొండా ఉపేందర్, మామిడి వెంకన్న, లక్కం ఏడుకొండలు, గుడిబోయిన వెంకటేశ్వర్లు, రెడ్డిమళ్ళ బాబురెడ్డి, కందిమళ్ళ హరిబాబు, కరుణాకర్ పాల్గొన్నారు. చెరువుమాధారం గ్రామంలో సిఐటియు నాయకురాలు బి.కోటేశ్వరీ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అరుణ పతాకాన్ని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి ఎగురవేసారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకలు నాగార్జున, వెంకటయ్య, సైదెల్లి, రవి, మారతమ్మ, నర్సింహరావు, మజీద్, తిరపయ్య, నవాబ్, మైమద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, సిఐటియు ఆధ్వర్యంలో నేలకొండపల్లి, పైనంపలి ్ల, బోదులబండ, రాజేశ్వరపురం గ్రామాలలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మేడే పతాకాలను సిఐటియు జిల్లా నాయకుడు పగిడికత్తుల నాగేశ్వరరావు ఎగురవేసి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు చెరుకు శ్రీను, మహేష్ ,

గండారపు రామారావు, చిలక వెంకటేశ్వర్లు, నున్నా రామారావు, ఎస్‌ఖే.ఖాజా తదితరులు పాల్గొన్నారు. అంతేకాక, ఐఎఫ్టియు పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు



ఆధ్వర్యంలో నేలకొండపల్లి నందు మేడే ర్యాలీ నిర్వహిచారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వెంకన్న, శ్రీనివాసులు, వంశీ, పిచ్చయ్య, షకీలా, హీరాలాల్, కమలమ్మ, సాలయ్య, యాకూబ్‌మియా తదితరులు పాల్గొన్నారు. అలాగే, ప్రయివేట్ ఎలక్ట్రీషియన్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా జరిపారు. అంతేకాక, మండలంలోని వివిద గ్రామాలలో మేడే దినోత్సవ వేడుకలను

## షర్మిలని కలిసిన సామినేని



*ముదిగొండ, మే 1, ప్రభాతవార్త :*

వైఎస్ఆర్ టీపీ పార్టీ చీఫ్ వైఎస్ఆర్ షర్మిల పాలేరు నియోజకవర్గంలో వివిధ్గ రామాలలో నష్టపోయిన రైతుల సమస్యలను తెలుసుకుంటూ వారికి భరోసా కల్పిస్తూ చేస్తున్న యాత్రలో భాగంగా సోమవారం ముదిగొండ మండల వైఎస్ఆర్ టీపీ మండల అధ్యక్షుడు సామినేని రవి మర్యాద పూర్వకంగా కలిసి ఆమెకి అభినందనలు తెలిపారు. ఈ సందర్బంగా ముదిగొండ మండలంలో నష్టపోయిన రైతులకు భరోసా కల్పించాలని, గ్రామ దీపికలు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపి, గ్రామ పంచాయితీ సెక్రటరీ చేపట్టిన సమ్మెకు కూడా తమ సంఘీభావం తెలపాలని, వారి సమస్యలపై ప్రభుత్వం ధృష్టికి తీసుకెళ్ళాలని వారు తెలిపారు. దానికి వైఎస్ఆర్ షర్మిల సానుకూలంగా స్పందించారని రవి తెలిపారు.

## కార్మికులకు స్వీట్లు పంపిణీ



*వైరా, మే01,ప్రభాతవార్త:*

లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా వారి ఆధ్వర్యంలో మేడే సందర్భంగా చింతనిప్పు వెంకటయ్య మిల్లులోపనిచేస్తున్న కార్మికులతో మేడే గురించి కార్మికుల హక్కుల గురించి సంభాషణ జరిపామని లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు అన్నారు. కార్మిక, కర్షకుల సంక్షేమమే ధ్యేయంగా ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా దేశ ప్రగతికి పారిశ్రామిక అభివృద్ధి గీటురాయి అని, పేర్కొన్నారు. ఈ సందర్భంగా 30 మంది కార్మికులకు స్వీట్లు పంచి మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో రీజియన్ సెక్రటరీ ఉపేందర్‌రావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, రాయల కృష్ణారావు, కొల్లా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## చెమటోడ్చే శ్రామిక జనుల ఐక్యతే మేడే



*కామేపల్లి, మే 1 ప్రభాతవార్త:*

చెమటోడ్చే శ్రామిక జనుల ఐక్యతే మేడే అని సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు,జిల్లా నాయకురాలు ఏపూరి లతాదేవి అన్నారు.కామేపల్లి మండలంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కామేపల్లి,ఊటుకూరు, తాళ్లగూడెం తదితర గ్రామాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలను పురస్కరించుకుని పతాకాలను ఆవిష్కరించారు.వేడుకల విశిష్టతను వివరించారు.కార్మికుల ఐక్యత వర్ధిల్లాల్లి అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు.అనంతరం వారు ప్రసంగించారు.పాలక ప్రభుత్వాలు కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, శ్రమకు తగిన విధంగా ప్రతి ఫలంను చెల్లించాలని కోరారు.ప్రతి కార్మికునికి భీమా సౌకర్యం కల్పించాలని,మృతి చెందిన కార్మిక కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.కార్మికులు సమిష్టిగా పోరాటం చేసి తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.మండల నాయకులు కన్నమాల వెంకన్న,బండి శ్రీనివాస్,ఎస్ఎంసి కమిటి చైర్మెన్ అమిరిబోయిన తిరపయ్య యాదవ్, మోసం యుగంధర్, రాఘవ,దుంపటి వీరయ్య,వాసంశెట్టి వసంతరావు,మోసం తిరపతిరావు,శతకోటి సత్యనారాయణ, పుచ్చకాయల వెంకటకృష్ణ, వంకాయలపాటి ప్రసాద్,వార్డు సభ్యురాలు అమిరిబోయిన రజిత,సర్పంచ్ అజ్మీరా రాందాసునాయక్,మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అంతోటి అచ్చయ్య,సొసైటి అధ్యక్షులు తీర్ధాల చిదంబరరావు,ఎల్లమద్ది నరసింహారావు,బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కన్నమాల రాంబాబు,గండమాల చందర్‌రావు,,సిపిఎం నాయకులు భాగం రామారావు తదితరులు పాల్గొన్నారు.అదే విధంగా సిపిఎం,ఎన్‌డి,ఓపిడిఆర్ పార్టీలు,అనుబంధసంఘాల ఆధ్వర్యంలో కూడా మేడే వేడుకలను వాడవాడల్లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ,మండల నాయకులు బదావత్ శ్రీను,ఎన్‌డి ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ,పోలెబోయిన ముత్తయ్య,ఎర్రబాబు,నరాటి చందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.




## కేసీఆర్ ప్రభుత్వానికి చివరి ఎన్నికలు: షర్మిల



*తిరుమలాయపాలెం, మే 1, ప్రభాతవార్త :*

రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కేసీఆర్ ప్రభుత్వం పోయినప్పుడే రైతులకు న్యాయం జరుగుతుందని తెలంగాణ వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల అన్నారు. తెట్టెలపాడు గ్రామంలో అకాల వర్షాలతో నష్టపోయిన పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. కేసీఆర్ జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు మొక్కజొన్న రైతులకు ఎకరానికి రూ. 10వేలు అందిస్తానని గంటలో పంట నష్టపరిహారం రైతుల ఖాతాలో చేస్తామని హామీ ఇచ్చి వెళ్ళి నెలరోజులు కావస్తున్న రైతుల ఖాతాలో నష్టపరిహారం డబ్బులు జమ చేయకపోవడం శోచనీయమన్నారు. రైతులకు న్యాయం చేయాలంటే ప్రభుత్వాన్ని గద్దె దించి వైఎస్ఆర్ రాజన్న రాజ్యం తీసుకొస్తామని ప్రతి వర్గానికి ఫలాలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ రాష్ట్ర నాయకులు పిట్ట రామ్మోహన్‌రెడ్డి మీడియా ఇన్‌చార్జ్ శ్రీనివాస్‌రెడ్డి, పాలేరు నియోజకవర్గ సలహాదారు నంద్యాల రవీందర్‌రెడ్డి, మండల అఝధ్యక్షులు వాలూరి సత్యనారాయణ, అన్నబత్తుల కృష్ణ, పట్టాబి గుండా సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్మికుడు ఎర్రజెండా పార్టీ వైపు నడవాలి



*తిరుమలాయపాలెం, మే 1, ప్రభాతవార్త :*

ప్రపంచ దేశాలు ప్రస్తుత పరిణామాలను బట్టి కమ్యూనిస్టు బాటలో నడుస్తున్నాయని, ఎప్పటికైనా కమ్యూనిస్టులే మానవాళికి న్యాయం చేకూరుస్తారని, కమ్యూనిస్టు భావాలు కలిగిన ప్రతి కార్మికులు ఎర్రజెండా పార్టీ వైపు నడుస్తున్నారని తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. తిరుమలాయపాలెం, జల్లేపల్లి, దమ్మాయిగూడెం, హైదర్‌సాయిపేట, పాతర్లపాడు గ్రామాల్లో వీరభద్రం జెండాలను ఆవిష్కరించారు. మానవ జీవితానికి ఎర్రజెండానే పరిష్కారం చూపుతుందన్నారు. ప్రతి దోపిడీ వ్యవస్థకు ఎర్రజెండానే పరిష్కారం చేబుతుందని నమ్మిన మేధావులు ఎర్రజెండా వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. దేశంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మికుల 34 హక్కులను నాలుగుగా కుదించి కార్మికుల హక్కులను కాలరాస్తురన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్‌కె బసురుద్దీన్, పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, ఖమ్మం రూరల్ మండల పార్టీ కార్యదర్శి నండ్ర ప్రసాద్, అంగిరేకుల నర్సయ్య, వేగినాటి వెంకట్రావు, నాగటి సురేష్, పప్పుల ప్రసాద్, హస్నాబాద్ గ్రామ సెక్రటరీ పల్లి రమేష్, పిండిప్రోలు గ్రామ సెక్రటరీ పప్పుల ఉపేందర్, మండల నాయకులు కొలిచలం స్వామి, దొండేటి నిర్మల్‌రావు, ఎస్‌కె ఇమామ్, బింగ్ రమేష్, తుళ్ళూరు నాగేశ్వరరావు, అక్కినపల్లి కృష్ణ, సన్నాయిల ఇంద్రసేన, మోటుపతులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక, కర్షకుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## -మేడే ర్యాలీలో పాల్గొని మాట్లాడిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :**
వెట్టిచాకిరికి వ్యతిరేకంగా, కార్మికుల హక్కుల కోసం వీరోచిత పోరాటం చేసి హక్కులను సాధించుకుంటున్నారని, వారి పోరాట స్ఫూర్తితో కార్మిక, కర్షకుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి అనునిత్యం పనిచేస్తున్నారని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా సోమవారం ఖమ్మం నగరం 3వ టౌన్ మిర్చి మార్కెట్ వద్ద గల బీఆర్ఎస్‌కేవీ సంఘం కార్యాలయంలో కార్మిక జెండాను మంత్రి పువ్వాడ ఆవిష్కరించారు. ఖమ్మం వ్యసాయ మార్కెట్ ఆధ్వర్యంలో సుమారు 3వేల మంది మార్కెట్ కార్మికులకు ఏకరూప దుస్తులను మంత్రి పువ్వాడ పంపిణీ చేశారు. నగరంలోని పలు చోట్ల బీఆర్ఎస్‌కేవీ జెండాలను ఆవిష్కరించారు. మిర్చి మార్కెట్ నుండి ర్యాలీగా పంపింగ్ వెల్‌రోడ్, గాంధీ గంజ్, గాందీచౌక్, పీఎస్ఆర్ రోడ్, గుంటి మల్లన్న, టెంపుల్‌రోడ్, నయా బజార్ సెంటర్, జూబ్లీ క్లబ్, బ్రిడ్జి మీదుగా మయూరి సెంటర్, ఓల్డ్ బస్టాండ్, జడ్పీసెంటర్, ఇల్లందు సర్కిల్ నందు సభ, జమ్మిబండ, బోనకల్ క్రాస్‌రోడ్డు, చర్చ్ కాంపౌండ్ మీదుగా మిర్చి మార్కెట్ వరకు భారీ ర్యాలీ ప్రదర్శన కొనసాగింది. ఈ సందర్భంగా ఇల్లందు సర్కిల్ నందు జరిగిన సభలో వార మాట్లాడుతూ .. కార్మికులు, కర్షకుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని, నగరం విస్తరిస్తుందని, నగరంలో అద్భుతంగా రోడ్లు విస్తరించి, ప్రయాణ సౌకర్యాలు పెంచి అనేక మంది కార్మికులకు వివిధ రూపాల్లో ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి చేశామని, కార్మికులకు సౌకర్యాలు పెంచామని, సేవలను విస్తరించామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ కార్మిర వెల్ఫేర్ బోర్డ్ ద్వారా కార్మికులకు ఎవరికైనా ప్రమాదం జరిగితే రూ.6లక్షలు, ఇంట్లో పెళ్ళి అయితే రూ.30 వేలు, ప్రమాదం జరిగితే ఆదుకుంటుం దని అన్నారు. ఖమ్మంలో ఈఎస్ఐ ఆసుపత్రిని తీసుకురావడానికి కృషి చేస్తున్నామని, ప్రభుత్వ ఆసు పత్రిలో అన్ని రకాల చికిత్సలను అంది స్తామని అన్నారు. వచ్చే ఆరు నెలలు ఆటో కార్మి కులు నోరు తెరవాల్సిన అవసరం ఉందన్నారు. మనం చేసుకున్న అభివృద్ధి గూర్చి వివరించాలని కోరారు. సంఘటిత, అసంఘటిత రంగాలు అనే తేడా లేకుండా అన్ని వర్గాల సంక్షేమనానికి సమానంగా కృషి చేస్తున్నామని వివరించారు. నిర్మాణ రంగంలోని కార్మికుల సంక్షేమానికి బోర్డు ద్వారా ప్రతి ఏడాది కోట్ల రూపాయలు సహకారం పొందే అవకాశం లభించిందన్నారు. దేశ ప్రగతికి పారిశ్రామిక అభివృద్ధి గీటురాయి అని ఇందులో కార్మికులు, శ్రమ జీవులో భాగస్వాములు అని పేర్కొన్నారు. కార్మికులం దరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తుందని వెల్లడించారు. కేసిఆర్, కేటిఆర్ నాయకత్వంలో నా తెలంగాణ ఎనిమిదేండ్ల స్వరాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సాక్షిగా అమెరికా తరువాత అంతర్జాతీయ కంపెనీలు తమ తమ వ్యాపార కార్యకాలాపాలకు రెండవ కేంద్రంగా హైద్రాబాద్ నగరాన్ని ఎంచుకున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ విధంగా కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి కార్మికుల సంపూర్ణ సంక్షేమానికి పాటుపడుతున్న ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వానని తెలిపారు. మరోసారి కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులందరికి మేడే శుభాకాంక్షలు తెలిపారు.

# రూ.47 లక్షలతో నాలుగు రక్తనిధి కేంద్రాలు ఏర్పాటు

**- ఐసీఐసీఐ బ్యాంకు సీఎస్ఆర్ నిధులు రూ.20 లక్షలతో ప్రత్యేక వాహనం మంజూరు**

**- బ్లడ్ స్టోరేజీ యూనిట్ల ఏర్పాటుకు కృషి చేసిన ఆస్పత్రుల సమన్వయ అధికారి రవిబాబు**

**- ప్రత్యేకంగా అభినందించిన కలెక్టర్ అనుదీప్**

**కొత్తగూడెం, మే 1 - ప్రభాతవార్త:**
ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తం అందించేందుకు జిల్లాలో నాలుగు బ్లడ్ స్టోరేజీ యూనిట్లు ఏర్పాటుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. సోమవారం ఆయన మాట్లా డుతూ... రక్తనిధి, రకనత నిల్వ కేంద్రాలు ఏర్పాటుతో ప్రసవాలు, ఏదేని ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో సికిల్ సెల్ ఎనీమియా, తలసేమియాతో బాధపడుతున్న వారికి రక్తం ఎక్కించాలంటే రక్తనిధి నిల్వ కేంద్రాలు లేక ప్రజలు ఇబ్బందులు పడే వారని, ఈ కేంద్రాలు ఏర్పాటుతో అన్ని రోజుల్లో ప్రజలకు రక్తం ఎక్కించడానికి రక్త నిల్వలు అందుబాటులో ఉంటాయని ఆయన చెప్పారు. మారుమూల ప్రాంతాలైన అశ్వారావుపేట, మణుగూరు, ఇల్లెందు, పాల్వంచలకు బ్లడ్ స్టోరేజీ యూనిట్లు మంజూరైనట్లు తెలిపారు. రూ.47 లక్షలు వ్యయంతో ఈ నాలుగు ప్రాంతాల్లో రక్తనిధి స్టోరేజీ యూనిట్లు, పరికరాలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. వీటిలో కొత్తగా మణుగూరు, ఇల్లెందు, అశ్వారావుపేటలకు బ్లడ్ స్టోరేజీ యూనిట్ల ఏర్పాటుకు ఒక్కో యూనిట్‌కు రూ.13 లక్షల చొప్పున మొత్తం రూ.39 లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. పాల్వంచలో ఇప్పటికే స్టోరేజీ యూనిట్ ఉండగా పరికరాలు ఏర్పాటు కోసం రూ.8 లక్షలు మంజూరు చేసినట్లు ఆయన వివరించారు. రక్తహీనతతో బాధపడుతున్న వారికి, గర్భిణీలకు ఈ స్టోరేజీ యూనిట్లు సంజీవనిలా పనిచేస్తాయని ఆయన చెప్పారు. గతంలో రక్తం ఎక్కించాలంటే కొత్తగూడెం, భద్రాచలం ఆస్పత్రుల్లో మాత్రమే ఈ సేవలు అందుబాటులో ఉండేవని, వీటి ఏర్పా టుతో స్థానికంగా రక్తం ఎక్కించుకోవడానికి ప్రజలకు సులువు అవుతుందని అన్నారు. ఇల్లెందు, మణుగూరు, అశ్వారావుపేట ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఇప్పటికే ఆపరేషన్ థియేటర్లు ఏర్పాటు చేసి సర్జరీలు ప్రారంభించినట్లు వివరించారు. ఆపరేషన్ సేమయంలోను, యాక్సిడెంట్ కేసుల్లో అత్యవసర సమయాల్లో స్థానికంగానే ఈ స్టోరేజీ కేంద్రాల్లో అన్ని రోజుల్లో రక్తం అందుబాటులో ఉంటుందని అన్నారు. ఐసీఐసీఐ బ్యాంకు సీఎస్ఆర్ నిధులు రూ.20 లక్షలతో రక్తనిధి కేంద్రం నుంచి రక్తనిల్వ కేంద్రానికి తరలించడానికి ప్రత్యేక వాహనాన్ని మంజూరు చేసి నట్లు చెప్పారు. గత ఆరు నెలలుగా బ్లడ్ స్టోరేజీ యూనిట్ల ఏర్పాటుకు కృషి చేసిన ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రవిబాబును కలెక్టర్ అభినందించారు.

# చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

**రైతులకు జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ భరోసా**

**ఖమ్మం, మే 1, ప్రభాతవార్త:**
రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని , రైతులు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా 230 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఇప్పటి వరకు 197 కొనుగోలు కేంద్రాల ద్వారా 21,513 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యంలో 17,953 మెట్రిక్ టన్నుల ధాన్యం సంబంధిత మిల్లులకు తరలించినట్లు కలెక్టర్ తెలిపారు. రైస్ మిల్లులలోని భియ్యం భారత ఆహార సంస్థ గోడౌన్‌లలో అన్లోడ్‌కు కొంత జాప్యం జరుగుతున్నందున రైస్ మిల్లులలో స్థలాభావం వల్ల ధాన్యం సేకరణలో కొంత ఇబ్బంది కలుగుతున్నట్లు , ఇట్టి సమస్యను అధిగమించి ధాన్యం కొనుగోలు వేగవంతం చేస్తామని కలెక్టర్ అన్నారు. వాతావవరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వర్షానికి ధాన్యం తడవకుండా టార్పలిన్‌లు కప్పుకోవాలని,ధాన్యం తడిస్తే ఆరబెట్టుకోవాలని ఆయన తెలిపారు. రైతులు కొంత ఓర్పు వహించి సమన్వయం పాటించాలని అదికారులకు సహకరించాలని అన్నారు. కొనుగోలుకు కాస్త ఓపిక పట్టాలని ప్రతి రైతు పండించిన ధాన్య కొనుగోలు చేస్తామని రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని కలెక్టర్ అన్నారు.




# ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణ దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ వీవి. గౌతమ్**



**ఖమ్మం, మే 1, ప్రభాతవార్త:**
ప్రభుత్వ ఉత్తర్వులు 58 కింద ప్రభుత్వ స్థలాల్లో నివారం ఏర్పరుచుకున్న వారు, ఆయా స్థలాల క్రమబద్ధీకరణ చేసుకున్న దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ అన్నారు. సోమవారం ఐడిఓసీలోని సమావేశ మందిరంలో అ ధికారులతో జీవో 58 కింద స్థలాల క్రమ బద్ధీకరణపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమబద్ధీకరణకు కటాఫ్ తేదీ 2014 జూన్ 2 ఉండగా, ప్రభుత్వం అట్టి కటాఫ్ తేదీని 2020 జూన్ 2 వరకు పొడిగించినట్లు తెలిపారు. 2020 జూన్ 2వరకు నివారం ఏర్పరుచుకొని ఉన్నవారు క్రమబద్ధీకరణకు అర్హులని అన్నారు. పొడిగించిన కటాఫ్ తేదీకి దరఖాస్తు చేసుకొనుటుకు గడువు ఇచ్చినట్లు తెలిపారు. గతంలో కటాఫ్ తేదీ దాటిన వారు తిరస్కరణకు గురైనట్లు , అట్టి దరఖాస్తులను తిరిగి దరఖాస్తు చేశారన్నారు. కటాఫ్ తేదీ మార్పు తరువాత అర్హులుగా ఉన్న వారిని గుర్తించి ,వారు దరఖాస్తుచేసే విధంగా ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి చర్యలు తీసుకుం టున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటి వరకు పరిశీలన చేసిన దరఖాస్తులు 3,253 దరఖాస్తులను ఆమోదించి , 2720 పట్టాలను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. క్రమబద్ధీకరణక వచ్చిన దరఖాస్తులలో 5346 తిరస్కరణ కాగా, కొత్తగా 3,404 గృహాలను గుర్తించినట్లు సోమవారం మొత్తంగా 13517దరఖాస్తులు పరిశీలనలో ఉన్నట్లు ఆయన తెలిపారు. అర్హులైన వారికి త్వరలో పట్టాల పంపిణీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్ ఎన్.మధుసుధన్, డిఆర్ఓ శిరీష,ఖమ్మం ఆర్డీఓ రవీంద్రనాథ్, కలెక్టరేట్ రెవెన్యూశాఖ సూపరిండెంట్లు , వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా తహసీల్దారులు పాల్గొన్నారు.

